జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 62 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

# 22ఏలో ఉన్నా.. రిజిస్ట్రేషన్







**జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులున్న ఆస్తులకు అవకాశం**

**ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం**

**తక్షణ రిజిస్ట్రేషన్లకు రెవెన్యూ శాఖ ఉత్తర్వులు**

**సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీలు...**

**జీవోలు 118, 76 తర్వాత మరో కీలక నిర్ణయం**

**ఆస్తులున్నా ఏళ్లుగా క్రయవిక్రయాలు చేసుకోలేక ఇబ్బంది పడుతున్న వారికి ఊరట**

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత 22ఏ జాబితాలో ఉన్న భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏళ్లుగా చేతిలో ఉన్న ఆస్తులను విక్రయించుకోలేక, కొనుగోలు చేసిన ఆస్తులను తమ పేర్లపై బదిలీ చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికి ఊరట కల్పించేలా రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 22ఏ జాబితాలో భూమి ఉన్నప్పటికీ సంబంధిత ప్రభుత్వ సంస్థల నుంచి చట్టబద్ధమైన లేఅవుట్, భవన నిర్మాణం, అపార్ట్‌మెంట్ అనుమతులు పొందిన ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, ఫ్లాట్లను నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మార్గం సుగమం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన హామీ మేరకు 22ఏ సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించే చర్యల్లో భాగంగానే సహచర మంత్రులతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూములు రికార్డుల్లో 22ఏ జాబితాలో నమోదు కావడం వల్ల వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం అనేక ప్రాంతాల్లో ప్రజలకు సమస్యగా మారింది. ఒకవైపు తాము కొనుగోలు చేసిన ఆస్తులకు సంబంధించి పత్రాలు, లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు ఉన్నప్పటికీ.. రిజిస్ట్రేషన్ సమయంలో 22ఏ అంశం అడ్డంకిగా మారడంతో యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకు రుణాలు, ఆస్తుల విక్రయాలు, వారసత్వ బదలాయింపులు తదితర అంశాలపైనా ప్రభావం పడుతోంది.

## పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నాం



**దూరదృష్టితో ఫ్యూచర్‌సిటీలో స్పోర్ట్స్ స్కిల్ యూనివర్సిటీ..**

**తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు పిల్లలు కష్టపడాలి...**

**ప్రభుత్వ సంకల్పం మేరకు విద్యార్థుల్ని టీచర్లు తీర్చిదిద్దాలి...**

## ఓటర్ల మ్యాపింగ్‌లో పొరపాట్లకు తావులేదు


**ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి**

**ఎన్నికల అబ్జర్వర్ ఇళంబర్తి**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి):** ఓటర్ల మ్యాపింగ్, ఎన్యూమరేషన్ నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఓటర్ల జాబితా సవరణ అబ్జర్వర్ ఇళంబర్తి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం వికారాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఓటర్ల మ్యాపింగ్ పురోగతి, ఓటర్ల సంఖ్య, ఎన్యూమరేషన్ నోటీసుల జారీ, పెండింగ్ అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రోడ్డు ప్రమాదం



ఎర్టిగా కార్ ను ఢీకొన్న ఇన్నోవా కారు

అదుపుతప్పి పల్టీలు కొట్టిన ఎర్టిగా కారు, ఇద్దరికీ గాయాలు

ఆస్పత్రికి తరలింపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎయిర్పోర్ట్ పోలీసులు

## అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నూతన భవన నిర్మాణం



**ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.**

**ఉప్పల్,సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి:** గురువారం కాప్రా మండలం లోని గబ్బిలాల పేటలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలు లోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు.

# పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నాం...

**దూరదృష్టితో ఫ్యూచర్‌సిటీలో స్పోర్ట్స్ స్కిల్ యూనివర్సిటీ..**

**తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు పిల్లలు కష్టపడాలి...**

**ప్రభుత్వ సంకల్పం మేరకు విద్యార్థుల్ని టీచర్లు తీర్చిదిద్దాలి...**

**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...**

**గురుకుల విద్యాపీఠ్ వేదికగా జోనల్ స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే...**

**ఉన్నతస్థాయిలో రాణించేలా పిల్లల్ని క్రీడల్లో ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడి...**







**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి:** పిల్లల భవిష్యత్‌కు బంగారుబాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం విద్యార్థుల భవిత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్' జోనల్ స్థాయి పోటీలు ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్ వేదికగా ఆయన ప్రారంభించారు. క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు... వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పరేడ్ మార్చ్‌తో ఘనస్వాగతం పలికారు. పిల్లల గౌరవవందనం స్వీకరించిన మల్‌రెడ్డి..., జెండా ఊపి, క్రీడల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మల్‌రెడ్డి రంగారెడ్డి... సమాజమార్పు విద్యతోనే సాధ్యమని చెప్పారు. ఇందుకోసమే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మారుమూల ప్రాంతం, అట్టడుగు వర్గాలకు సైతం నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్యనందించేందుకు దృష్టి సారించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఫ్యూచర్‌సిటీలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో విద్యావిప్లవానికి ఆరుట్ల నుంచే శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పిన మల్‌రెడ్డి... తల్లిదండ్రుల కలల్ని పిల్లలు సాకారం చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల పలు విజ్ఞాపనలను స్వీకరించిన ఎమ్మెల్యే... స్పోర్ట్స్ యూనిఫాం, ఇతర సౌకర్యాల కల్పనకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, ఎంఈఓ హిర్యా నాయక్, గురుకుల విద్యాపీట్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దారు రాఘవేందర్, వర్త్య రాందాస్ నాయక్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు రావణమోని లింగం ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ దొంతరమోని రాజు, తాళ్ల మహేష్ గౌడ్, సుబ్బురు మల్లికాపాండు, కర్ణంగూడ సర్పంచ్ తిరుమలరెడ్డి, పలువురు అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నూతన భవన నిర్మాణం

**ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.**





**ఉప్పల్,సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి:** గురువారం కాప్రా మండలం లోని గబ్బిలాల పేటలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలు లోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. అధార్ లేని పిల్లలకు ఆధార్ క్యాంప్ నిర్వహించి ఆధార్ అందించాలని కాప్రా తహసీల్దారును ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నూతన భవనాన్ని నిర్మించేందుకు స్థల సేకరణ నిమిత్తం స్థల వివరాలను తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. గబ్బిలాల పేటలోని సర్వే నంబర్లు 285, 299, 300, 185 లలో అందుబాటులో ఉన్న స్థలాల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సర్వే నంబర్లలో ఏమైనా భూ సమస్యలు, కోర్టు కేసులు ఉన్నాయా అనే వివరాలను తకు నివేదిక పంపాలని తహసీల్దారుకు సూచించారు. స్థానికులు 300 లేదా 185 సర్వే నంబర్లలలో నిర్మిస్తే అందరికి అందుబాటులో ఉంటుందని కోరాగా, పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ వారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాడానికి ముందుగానే అనుమతించడం జరిగిందని వివరించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యా శాఖా అధికారి రేణుక, కాప్రా మండల తహసీల్దార్ మతిన్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత, మహిళలకు పెరటి కోళ్ల పెంపకం చక్కటి ఆదాయ వనరులు

**పీవీఎన్ఆర్టీవియూ విస్తరణ విభాగ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్**

**పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో పెరటి కోళ్ల పెంపకంపై ముగిసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం**

**శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది యువతి, యువకులకు సర్టిఫికెట్లు అందజేత**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** గ్రామీణ యువత, మహిళలకు పెరటి కోళ్ల పెంపకం చక్కటి ఆదాయ వనరులు అని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య కళాశాల విస్తరణ విభాగ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం, రైతు శిక్షణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'పెరటి కోళ్ల పెంపకం' మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ఘనంగా ముగిసింది. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన 'విజయ వాహిని ఛారిటబుల్ ట్రస్ట్' సమన్వయంతో ఎంపిక చేసిన సుమారు 30 మంది ఎస్సీ, ఎస్టీ మహిళా యువ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు ఈ శిక్షణ అందించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రశంసా పత్రాలను (సర్టిఫికెట్లు) అందజేశారు.

ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విస్తరణ విభాగ సంచాలకులు డాక్టర్ ఎం. కిషన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువత మరియు మహిళలకు పెరటి కోళ్ల పెంపకం ఒక చక్కటి ఆదాయ వనరు అని పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయాన్ని ఆర్జించవచ్చుని, కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు పోషకాహార భద్రత కూడా లభిస్తుందని ఆయన తెలిపారు. పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. మాధురి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు సరికొత్త నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం సమృద్ధి సాధించడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కోళ్ల విభాగ శాస్త్రవేత్తలు డా. దైద కృష్ణ, డా. హనుమంతరావు, డా. అనిల్ పవన్, డా. పురుషోత్తం, డా. శ్రీలత తదితరులు అభ్యర్థులకు కోళ్ల లో మేలైన జాతులు, ఆధునిక యాజమాన్య పద్ధతులు, దాణా తయారీ, వ్యాధి నిరోధక టీకాలు, జీవ భద్రతా చర్యలపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు.?ఇక్కడ నేర్చుకున్న శాస్త్రీయ మెళకువలతో సొంతంగా కోళ్ల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదుగుతామని, అలాగే తమ గ్రామంలోని ఇతర రైతులకు కూడా వీటిపై అవగాహన కల్పిస్తామని శిక్షణార్థులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రైతు శిక్షణ కేంద్రం అధికారిణి డా. పి. అమరేశ్వరి సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.




# ప్రజలందరిపై వినాయకుని ఆశీస్సులు ఉండాలి..!

**వేలం పాటలో లడ్డు దక్కించుకున్న శమంత రవీందర్ గౌడ్**



**నందిగామ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో వినాయకుని వద్ద లడ్డు వేలం పాట జరిగింది. భక్తులు నినాదాల మధ్య సీనియర్ నాయకులు నవపేట శమంత రవీందర్ గౌడ్ వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని అన్నారు. తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథునికి లడ్డు రక్షించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ లో మంచినీళ్ల పైప్ లైన్ కొరకు నిధులు కేటాయించండి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**





**ఉప్పల్,సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి:** చిల్కానగర్ డివిజన్లోని నవోదయ కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన వీధిలో వెంటనే మంచినీళ్ల పైప్ లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించమని చిల్కానగర్ డివిజన్లోని నవోదయ కాలనీ బస్తీ వాసుల తో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కు వారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిలుక నగర్ నవోదయ కాలనీలో కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన విషయాన్ని వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కు తెలుపుతూ వాటర్ పైపుల నిర్మాణం కొరకు వెంటనే నిధులు కేటాయించా లని నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. వెంటనే స్పందించిన జిఎం సంతోష్ వీలైనంత త్వరలో పైప్ లైన్ సాంక్షన్ కి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాలేందర్, బాల మల్లేష్, నరేష్, రాజ్ కుమార్, రాధాకృష్ణ ,సాయి, బళ్ళు, దుర్గాప్రసాద్, మొదలగు వారు పాల్గొన్నారు.శ్రీ

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదకు అభినందనలు



**మేడ్చల్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన నేరెళ్ల శారదను గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా ఆమె కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ ధనలక్ష్మి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు జి. రవి ముదిరాజ్ తదితరులు నేరెళ్ల శారదను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఆమె పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని, రాష్ట్రవ్యాప్తంగా మహిళల గౌరవం, భద్రత, సాధికారత, సంక్షేమం కోసం సమర్థవంతంగా కృషి చేసే శక్తి ఆమెకు లభించాలని వారు ఆకాంక్షించారు. మహిళలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారికి అండగా నిలవాలని కోరుతూ నేరెళ్ల శారదకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో గురువారం 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో చెక్కుల మంజూరుకు ఎక్కువ సమయం పట్టేదని, ప్రస్తుతం 3--4 నెలల్లోనే మంజూరు అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సాయి కృష్ణ ఎన్‌క్లేవ్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**బడంగ్‌పేట్, హైదరాబాద్:** బడంగ్‌పేట్‌లోని సాయి కృష్ణ ఎన్‌క్లేవ్లో శ్రీ ధృజ యువ భక్తి మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 11 రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా కాలనీ వాసులు, మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాద వితరణతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. యువజన సభ్యులు ఐకమత్యంతో ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. 11 రోజుల పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం ట్యాంక్‌బండ్‌లో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో హరీష్ కుమార్, రవి తేజ, సాయి కుమార్, శివ కుమార్ గౌడ్, అఖిల్, అరవింద్, రోహిత్, నితిన్, మాధవన్, నిఖిల్, రతన్, కిట్టు, సాయి విశాల్, విశాల్, వెంకట్, సాయి రామ్ రెడ్డి, రేవంత్ రెడ్డి, శశాంక్, భారద్వాజ్ తదితర యువజన సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. రానున్న సంవత్సరాల్లో కూడా శ్రీ ధృజ యువ భక్తి మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని కొనసాగిస్తామని మండలి సభ్యులు తెలిపారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఘనంగా గణేష్ నవరాత్రుల పూజలు -- జిల్లా గణేష్ నేత



**కూకట్పల్లి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )** గణేష్ నవరాత్రుల పూజ కార్యక్రమంలో జిల్లా గణేష్ నేత ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో వినాయక నవరాత్రుల సందర్భంగా పూజ కార్యక్రమంలో జిల్లా గణేష్ నేత. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ తులసీ నగర్ ఎన్టీఆర్ నగర్ పీజేఆర్ నగర్ నవోదయ కాలనీ పాపమ్మ బస్తి దత్తాత్రేయ కాలనీ శంశిగుడ తదితర వినాయక మండపంలో పూజాకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది తదనంతరం అన్నప్రసాదా కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉంది ఈ నవరాత్రులు స్వేచ్ఛవాతవరణం లో ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా పూజలు జరుపుకోవడం శుభపరిణామం అలాగే నిమర్జన కార్యక్రమంలో కూడా ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా మండప కమిటీ సభ్యులు చొరవ తీసుకొని విఘ్నవినాయక ఊరేగింపు కొనసాకించాలని అన్నారు . ఈకార్యక్రమంలో మండపం కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రోడ్డు ప్రమాదం

**ఎర్టిగా కార్ ను ఢీకొన్న ఇన్నోవా కారు**
**అదుపుతప్పి పల్టీలు కొట్టిన ఎర్టిగా కారు, ఇద్దరికీ గాయాలు**
**ఆస్పత్రికి తరలింపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎయిర్పోర్ట్ పోలీసులు**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** అతికి వేగంగా ఇన్నోవా కారు కారు వెళ్లి ఎర్టిగా కారుని ఢీకొట్టడంతో ఎర్టీగా కారు పల్టీలు కొట్టి ఇద్దరికీ గాయాలైన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో చోటుచేసుకుంది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రధాన డెకత్లాన్ వద్ద సిగ్నల్ జంప్ చేసిన ఇన్నోవా కారు, మరుతి ఎర్టిగా కారును బలంగా ఢికొట్టింది. ఈ ప్రమాదంలో ఎర్టిగా కారు రెండు పల్టీలు కొట్టి ఆగిపోయింది. ఇర్టిగా కారును ఢీ కొట్టిన ఇన్నోవా కారు దాదాపు కిలోమీటర్ దూరం వెళ్లి ఆగిపోయింది. దుబాయ్ నుండి వచ్చిన తన బంధువును ఇన్నోవా కారులో ఎక్కించుకుని డ్రైవర్ బయటకు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఎయిర్ పోర్ట్‌లోని డెకత్లాన్ వద్ద సిగ్నల్ ను జంప్ చేసి వేగంగా వచ్చిన ఇన్నోవా, పక్కనుంచి వస్తున్న ఎర్టిగా కారును ఢీకొట్టింది. ప్రమాదంలో ఎర్టిగా కారు డ్రైవర్ కు గాయాలయ్యాయి. ఇన్నోవా కారులో ఎయిర్ బెలూన్ లు తెరుచుకోవడంతో అందులో ఉన్న ఇద్దరికీ పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ఎయిర్ పోర్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు.
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎయిర్పోర్ట్ పోలీసులు.

# కేఎల్‌హెచ్‌లో 'ఏఐ-ఎస్ఐఐఎస్ 2026' ప్రారంభం




**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్‌లో మూడు రోజుల 'ఐఈఈఈ ఏఐ-ఎస్ఐఐఎస్ 2026' సదస్సు ప్రారంభమైందని కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవీష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఏఐ, ఇండస్ట్రియల్ ఎల్ఓటీ భద్రత, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్‌పై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. 886 పరిశోధన పత్రాల్లో 187 ఆమోదం పొందగా, 123 ప్రదర్శనకు నమోదైనట్లు తెలిపారు. సదస్సులో జువాన్ జోస్ రోడ్రిగ్జ్-ఆండినా, స్టామటిస్ కర్నౌస్కోస్, జాన్ హాస్, కవింగా ఉపుల్ ఏకనాయక, ప్రీతి బజాజ్, అశిష్ సింఘాల్ పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రవంచ పరిశోధన, పరిశ్రమల దృక్పథాలను క్యాంపస్‌కు తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకృష్ణ మార్గదర్శకత్వంలో డాక్టర్ మౌస్మి అజయ్ చౌరాసియా కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

# త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జనం

శరణాలయ్య బొజ్జ గణపయ్య



**కుత్బుల్లాపూర్ 24(ప్రజా జ్యోతి )** గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్- 2 లో రోడ్ నెంబర్ 21 లో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ విచ్చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. గణనాధుని యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. పుట్ట భూలక్ష్మణ్ మాట్లాడుతూ గణేష్ నిమర్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ , మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొదటి లడ్డును 1,36,000 రాజేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ ప్రెసిడెన్సీ, రెండవ లడ్డును సిద్దు 95000 వేలకు వేలంపాటలో కొన్నారు. లక్కీ లాటరీ లో భాగ్యలక్ష్మి మరో లడ్డును గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట అనిల్ కుమార్, ఆదిత్య, విష్ణు, జై, ప్రథమేష్, మనీష్, అరుష్, సమీర్, వినీల్, భూ లక్ష్మణ్, భాగ్యలక్ష్మి, కమల, హేమ, అరుణ, రజిని, శిరీష, శ్రావణి, సీత, సాయినాథన్, త్రిశూల్ యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఎం హెచ్ ఆర్ కాలనీ అభివృద్ధికి మైనంపల్లి హనుమంతరావు భరోసా



**అల్వాల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎం హెచ్ ఆర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం, కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం కాలనీలోని అంతర్గత రహదారులు బురదమయంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న పరిస్థితిని హనుమంతరావు పరిశీలించారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు జోనల్ కమిషనర్‌తో మాట్లాడి, ఎం హెచ్ ఆర్ కాలనీ వాసుల సమస్యలు, ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తోట లక్ష్మీకాంత్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, బుచ్చిరెడ్డి సుధీర్ రెడ్డి, జీవన్, రామకృష్ణ, మోహన్ రావు, గోపాల్ జీ., సంతోష్ కుమార్, శంకర్, నరసింహారెడ్డి, నవీన్, రావు, ఖలీల్, సుధారాణి, వరలక్ష్మి, స్థానిక నాయకులు లడ్డు రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వేదికపై ప్రగతినగర్ 'ఐరిస్ ఫ్లోరెట్స్'

కరస్పాండెంట్ జ్యోత్స్న శరత్ రెడ్డి హర్షం




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )** దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా నిర్వహించిన జాతీయ స్థాయి విద్యా పురస్కారాల్లో నిజాంపేట్ సర్కిల్, ప్రగతినగర్ ఎన్నారై కాలనీ లోని 'ఐరిస్ ఫ్లోరెట్స్ -- ది హ్యాపీ ప్లే స్కూల్' విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటింది. ద్వారకలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో సెప్టెంబర్ 22, 23 తేదీలలో నిర్వహించిన "సిఫోర్ స్కూల్ ర్యాంకింగ్స్ / ఈడియు ఎక్స్‌పో గ్లోబల్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026" సదస్సులో పాఠశాలకు రెండు ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాలను అందజేశారు. పాఠశాలలో చిన్నారుల సమగ్ర రక్షణ, ఆరోగ్యం మరియు వెల్-బీయింగ్‌కు అత్యున్నత ప్రాధాన్యతనిచ్చినందుకు గాను 'ఎక్సలెన్స్ ఇన్ సేఫ్టీ, హెల్త్ & వెల్-బీయింగ్' పురస్కారం లభించింది. అదేవిధంగా విద్యార్థుల సహజ ఆసక్తులు, అవసరాలకు అనుగుణంగా వినూత్న అభ్యాస విధానాలను అమలు చేస్తున్నందుకు 'ఎక్సలెన్స్ ఇన్ చైల్డ్-సెంట్రిక్ లెర్నింగ్' అవార్డు దక్కింది. ఈ రెండు పురస్కారాలతో జాతీయ స్థాయిలో పాఠశాల అగ్రగామిగా నిలిచింది. జాతీయ పురస్కారాలు దక్కడంపై కరస్పాండెంట్ జ్యోత్స్న శరత్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందించే తమ నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ, బోధనేతర బృందానికి, పాఠశాలపై నమ్మకముంచిన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ తుర్లపాటి శిరీష్, స్థానిక కాలనీ ప్రతినిధులు, విద్యావేత్తలు పాఠశాల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన దుర్గా అశోక్



**దూలపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ దూలపల్లి డివిజన్ అధ్యక్షులురాలు బూరుగుబావి దుర్గా అశోక్ చెరువు వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గంగాల శివుడు, మహేష్, భాగ్యనగర్ కన్వీనర్ దూలపల్లి ఫర్హె అశ్విన్‌తో కలిసి నిమజ్జన విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# రెండు డిఏ ల విడుదలకు అంగీకారం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కృతజ్ఞతలు తెలియజేసిన హైదరాబాద్ జిల్లా టీజీవో అధికారుల సంఘం ఎం బి కృష్ణ యాదవ్, మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** నాలుగు ఒప్పందాల్లో ముఖ్యమైన ఐదు డి.ఎ లకు గాను రెండు డిఎ ల విడుదలకు,పిఆర్ సి కమిటీ నివేదిక త్వరితగతిన తెప్పించేలా, నగదు రహిత ఎంప్లాయ్ హెల్త్ కార్డ్, ఉద్యోగుల చిరకాల ఆకాంక్ష సి.పి.ఎస్ రద్దు, ఓ.పి.ఎస్ పునరుద్ధరణ అంశం, పాత బిల్లుల క్లియరెన్స్ తమ సానుకూలత తెలిపిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కి,వారికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఫైనాన్స్ సెక్రటరీ,జి.ఎ.డి సెక్రెటరీ ఎక్కాగారికి హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ విషయములో ప్రభుత్వాన్ని ఒప్పించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన టీజీవోస్ చైర్మన్ మారం జగదీశ్వర్ & సెక్రెటరీ జెనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు,టి.ఎన్.జి వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని,టి.జి.వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్,ఇతర రాష్ట్ర నాయకత్వానికి వారు జరిపిన చర్చలు అభినందనీయం హృదయపూర్వక ధన్యవాదాలు ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్,సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్,అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న,వైస్ ప్రెసిడెంట్ ఎంజుల రెడ్డి, ట్రెజరర్ ఏ.వెంకటరమణ,జాయింట్ సెక్రటరీలు డాక్టర్ క్రొత్త విద్యాసాగర్,ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు. టీజీఈ జేసీ నాయకత్వంలో ఉద్యోగుల హక్కుల సాధన కొరకు ఐక్యంగా ముందుకు సాగుదాం,సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేద్దాం అని ఉద్ఘాటించారు.

# ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

## 11 రోజులుగా అంగరంగ వైభవంగా గణేశ నవరాత్రి ఉత్సవాలు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )** ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అధ్యక్షులు దేగల సతీష్ బాబు నాయకత్వంలో 11 రోజులుగా గణేశ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.11 రోజుల పాటు ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, సాయంత్రం వేళల్లో పిల్లలు, మహిళలు మరియు కాలనీ వాసుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఒకే కాలనీ -- ఒకే గణపతి -- ఒకే వేదిక గత 20 సంవత్సరాలుగా ఉషోదయ కాలనీలో ఒకే గణపతిని ప్రతిష్ఠించి, సుమారు 1,000 కుటుంబాలు ఒకే చోట, కమ్యూనిటీ హాల్‌లో కలిసి పూజలు నిర్వహించడం మన కాలనీ ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మట్టి గణపతి విగ్రహాన్నే ప్రతిష్ఠించి పూజించడం జరిగింది. పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, కాలనీ పార్కులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పవిత్ర జలంలో మట్టి గణపతిని నిమజ్జనం చేయడం జరుగుతోంది. సాంప్రదాయాలు సంస్కృతి సేవ ఉట్టి కొట్టే కార్యక్రమం, లడ్డూ పాట కార్యక్రమం, పిల్లలు మరియు మహిళల కోసం వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా ప్రతి సంవత్సరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.



5,000 మందికి అన్నదానం

గణేశ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా సుమారు 5,000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. భక్తులకు సేవ చేయడం ద్వారా గణనాథుని ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా భావిస్తున్నాము.కమిటీకి ప్రత్యేక అభినందనలుఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధ్యక్షులు దేగల సతీష్ బాబు , జనరల్ సెక్రటరీ బి. నరసింహా రెడ్డి ,మరియు గణేశ ఉత్సవ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు.అలాగే 11 రోజుల పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి కాలనీ కుటుంబానికి, దాతలకు, భక్తులకు మరియు సేవా కార్యకర్తలకు ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.గణపతి బప్పా మోరియా!

మంగళమూర్తి మోరియా! పర్యవరణ పరిరక్షణతో భక్తి -- ఐక్యతతో ఉత్సవం -- సేవతో సమాజం

# గచ్చిబౌలి ఎంఏసి హౌసింగ్ సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికైన కట్కూరి శ్రీకాంత్‌కు ఘన సన్మానం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి టి ఎన్ జి ఓ ఎస్, ముట్యుల్ యాడెడ్ కార్పొరేట్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికైన కట్కూరి శ్రీకాంత్ ని గురువారం హైదరాబాద్ అబిడ్స్‌లోని భీమా భవన్, తిలక్ రోడ్లో వివిధ శాఖల ఉద్యోగులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పే ఁ అకౌంట్స్ ఆఫీస్ యూనిట్ ప్రెసిడెంట్ సంతోష్, సెక్యూరిటీ బాల నర్సింగ్ రావు,ట్రేసురస్ ఆదిత్య, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ బాబు,శంకర్, సందీప్, స్టేట్ ఎడిట్ డిపార్ట్మెంట్ కు చెందిన మహేష్,ఆనంద్,ఎన్ సి సి డిపార్ట్మెంట్ కు చెందిన దర్గా,రాజేష్ తదితరులు పాల్గొని కట్కూరి శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపారు. అలాగే టి ఎన్ జి ఓ ఎస్,యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ నాయకులు అమరేందర్,వరలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి,అర్మని రాజు, విజయ్ లక్ష్మి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఎక్సైస్ డిపార్ట్మెంట్ నుంచి మహేందర్ రావు పటేల్,పి ఏ ఓ నుంచి అశోక్, సైదులు,సులోచన,రూప, అలాగే జే.ఆర్ పవర్,కృష్ణ,శీను,క్రాంతి కుమార్,శ్రీకాంత్,రమేష్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కట్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి డైరెక్టర్‌గా ఎన్నుకున్న గచ్చిబౌలి టి ఎన్ జి ఓ ఎస్, ఎంఏసి హౌసింగ్ సొసైటీ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సొసైటీ అభివృద్ధి,సభ్యుల సంక్షేమం,వారి హక్కుల పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని,సభ్యుల సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.తన ఎన్నిక సందర్భంగా వివిధ శాఖల ఉద్యోగులు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి, అందించిన అభినందనలు,ఆశీస్సులకు శ్రీ కట్కూరి శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# రూ.21.50 లక్షలతో శ్రీరామ్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి అడుగులు

**అల్వాల్ సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)** శ్రీరామ్ నగర్ కాలనీలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎట్టకేలకు మంజూరు లభించింది. గత జూన్ 20న మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ నిర్వహించిన పరిశీలన అనంతరం సుమారు రూ. 21.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు మంజూరయ్యాయి. మంజూరైన పనులను ప్రారంభించే ప్రక్రియలో భాగంగా కాంట్రాక్టర్ సైదులు శ్రీరామ్ నగర్ కాలనీలోని సంబంధిత ప్రాంతాలను పరిశీలించి రోడ్ల నిర్మాణానికి అవసరమైన కొలతలను తీసుకున్నారు. త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంత్‌రావు సహకారం, మార్గదర్శకత్వంతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.కౌకూర్ పరిధిలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పనులు మంజూరయ్యే వరకు నిరంతరం ఫాలోఅప్ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కౌకూర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ సైదులు, కిష్టయ్య, అంజిరెడ్డి, సత్తిరెడ్డి, ఎన్ను వెంకటరెడ్డి, పెరుపల్లి శ్రీనివాస్, సామల వెంకట్‌రెడ్డి, శివరాజ్, రాజ్‌కుమార్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# రజకనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## రూ.21.50 లక్షలతో పనులు.. ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, సెప్టెంబరు 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధి 14వ వార్డు రజకనగర్‌లో రూ.21.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ కాసుల రాము గౌడ్, స్థానిక కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్‌తో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రజకనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్య క్రమంలో చేపడుతున్నట్లు చెప్పారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చేవెళ్ల పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు,



స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు రెండు గంటల ముహూర్తమా

## ఎల్లంపేట్ మున్సిపల్ కమిషనర్ తీరుపై బీజేపీ నేత మండపం

**మేడ్చల్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపల్ కమిషనర్ రోజుకు కేవలం రెండు గంటలు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటామని ప్రకటించడం హాస్యాస్పదమని ఎల్లంపేట్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కంచుగంట మహేష్ విమర్శించారు. సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు మాత్రమే ప్రజల వినతులు స్వీకరించేందుకు సమయం కేటాయించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు, పారిశుధ్యం, ఆస్తిపన్ను తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, పేద, మధ్యతరగతి ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు పరిమిత సమయం కారణంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను స్వీకరించి పరిష్కరించడం అధికారుల బాధ్యత అన్నారు. కమిషనర్ రోజుకు రెండు గంటల ప్రజా సందర్శన సమయాన్ని పునఃపరిశీలించి, కార్యాలయ పనివేళల్లో ప్రజలను కలిసేందుకు తగిన సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సంఘాలు, స్థానికులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని మహేష్ హెచ్చరించారు.



# దక్షిణాది విద్యార్థులపై రెండేళ్లు ప్రత్యేక దృష్టి

## ఫిజిక్స్‌వాలా వ్యవస్థాపకుడు, సీఈఓ అలఖ్ పాండే



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** దక్షిణ భారతదేశంలో విద్యా సేవలను విస్తరించేందుకు వచ్చే 24 నెలలు ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు ఫిజిక్స్‌వాలా(పిడబ్ల్యూ) వ్యవస్థాపకుడు, సీఈఓ అలఖ్ పాండే గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు వెల్లడించారు. మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబియు)తో ఐదేళ్ల భాగస్వామ్యంతో 18 వేల మందికి పైగా విద్యార్థులకు ఏఐ, స్కిల్లింగ్, కెరీర్ కోర్సులు అందించనున్నట్లు చెప్పారు. ప్రతీక్ మహేశ్వరి తోకలసి 2020లో స్థాపించిన పిడబ్ల్యూ ఇప్పటివరకు 4 కోట్ల మందికి పైగా విద్యార్థులను చేరుకున్నట్లు తెలిపారు. 2025-26లో 50 లక్షలకు పైగా పెయిడ్ విద్యార్థులు నమోదు కాగా, 16 టెస్ట్ ప్రిపరేషన్ విభాగాల్లో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.

# అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )** కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ లోని ఆదిత్య నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, సలహాదారులు చింతపంటి భూమయ్య మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గురువారం మధ్యాహ్నం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం లో అధ్యక్షులు నిరంజన్, భూమయ్య ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను తీసుకొని అన్నా సుమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ .

# సిద్ధాంతిలో గణపతి లడ్డూను రూ.1.67 లక్షలకు కైవసం చేసుకున్న కుక్కల కృష్ణ





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ సిద్ధాంతి కాలనీలో నిర్వహించిన గణపతి లడ్డూ వేలం పాట భక్తుల కేరింతల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేలం పాటలో కాలనీకి చెందిన ప్రముఖులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరకు సిద్దంతికి చెందిన కుక్కల కృష్ణ రూ.1,67,000/- లకు గణపతి లడ్డూను కైవసం చేసుకున్నారు. లడ్డూను కైవసం చేసుకున్న కుక్కల కృష్ణను సిద్ధాంతి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేసిన కాలనీ వాసులకు, భక్తులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గణపతి బప్పా మోరియా నినాదాలతో కాలనీ మొత్తం మార్మోగింది.

ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు, సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాండు యాదవ్



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు పాండు యాదవ్ గురువారం తవాయిపుర, నందమూరి నగర్, శ్రీనివాస్ కాలనీ, మాత్మా నగర్ తదితర ప్రాంతాల్లోని గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్, జయప్రకాశ్, అనిల్, సంజయ్, కిశోర్ యాదవ్, వెంకట్ రెడ్డి, సతీష్ యాదవ్, శివ, రాజు, సాయి యాదవ్, రాజు గౌడ్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాల పదో తరగతి టాపర్లకు శ్రీరామ్ గ్రూప్ స్కాలర్‌షిప్‌లు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 2025––26 విద్యా సంవత్సరానికి పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీరామ్ గ్రూప్ స్కాలర్‌షిప్‌లను అందించింది.చదువుకో తెలంగాణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.1 లక్ష, జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్ర స్థాయి రన్నరప్‌కు రూ.3 లక్షలు, రాష్ట్ర టాపర్‌కు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు.ఈ స్కాలర్‌షిప్‌ల ద్వారా విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించిన ఖర్చుల్లో కొంతమేరకు ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉంటుంది. 'మిషన్ 10వ క్లాస్' కార్యక్రమం రెండో ఎడిషన్‌లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు.ఈ కార్యక్రమం కింద మొత్తం 632 మంది విద్యార్థులను స్కాలర్‌షిప్‌లకు ఎంపిక చేశారు. రాష్ట్ర టాపర్ ఒకరు, రాష్ట్ర రన్నరప్ ఒకరు, 37 మంది జిల్లా టాపర్లు, 95 మంది అసెంబ్లీ నియోజకవర్గ టాపర్లు కలిపి మొత్తం 134 మంది విద్యార్థులకు జరిగిన కార్యక్రమంలో స్కాలర్‌షిప్‌లను అందజేశారు.ఈ కార్యక్రమానికి అర్హతగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని రాష్ట్ర బోర్డు పాఠశాలల్లో చదివిన విద్యార్థులను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు.విద్యార్థుల జాబితాను తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ అందించింది.విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేసిన అనంతరం తెలంగాణ గౌరవ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.... గురువారం మీరు సాధించిన విజయం మీ అంకితభావం, పట్టుదల, దృఢ సంకల్పానికి ప్రతిబింబం. యువ ప్రతిభావంతులను గుర్తించి,ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పది. ఎందుకంటే మీరే మన దేశ




భవిష్యత్తు. జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. ఎప్పుడైనా అలాంటి సవాలును ఎదుర్కొన్నప్పుడు, ఈ రోజును,ఈ స్థాయికి చేరుకునేందుకు మీరు సాగించిన ప్రయాణాన్ని గుర్తు చేసుకోండి.ఈ సందర్భం మీపై మీకు నమ్మకాన్ని పెంచి, ప్రతి అడ్డంకిని అధిగమిస్తూ మీ కలలను సాకారం చేసుకునే దిశగా నిరంతరం ముందుకు సాగేలా స్ఫూర్తినివ్వాలి,అని అన్నారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ కాస్పరస్ జె.హెచ్. క్రోమ్‌హౌట్ మాట్లాడుతూ...విద్య అవకాశాలకు మార్గం చూపే అత్యంత శక్తివంతమైన సాధనాల్లో ఒకటి. విద్యార్థులు సాధించిన ఈ విజయం వారి కృషి, పట్టుదలతో పాటు వారి కుటుంబాలు, ఉపాధ్యాయుల సహకారానికి నిదర్శనం. ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, సమాజ పురోగతికి తోడ్పడాలన్న శ్రీరామ్ గ్రూప్ దీర్ఘకాలిక ఆలోచనా విధానానికి ఈ కార్యక్రమం అనుగుణంగా ఉంది, అని అన్నారు.అదనంగా,498 మంది మండల టాపర్లను వారి వారి మండలాల్లో ప్రత్యేకంగా సత్కరించనున్నారు.రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి టాపర్లు గవర్నర్ చేతుల మీదుగా స్కాలర్‌షిప్‌లను అందుకున్నారు. తెలంగాణలో విద్యాభివృద్ధి,సమాజ సంక్షేమం పట్ల శ్రీరామ్ గ్రూప్‌కు ఉన్న సమిష్టి నిబద్ధతకు ఈ కార్యక్రమం ప్రతిబింబంగా నిలుస్తోంది.ఈ స్కాలర్‌షిప్‌లకు శ్రీరామ్ ఫైనాన్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ చిట్స్, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు ఆర్థిక సహకారం అందిస్తున్నాయి.

# గ్యాస్ కొత్త కనెక్షన్లకు బ్రేక్!

ఏడు నెలలుగా ఎదురుచూపులే.. కొత్తగా పెళ్లైన జంటలకు తిప్పలు

కనెక్షన్ కోసం దరఖాస్తుకు అవకాశం లేక ఇబ్బందులు

'ఎప్పుడు ఇస్తారో చెప్పేవారే లేరు.. అవసరం మాత్రం పెరుగుతోంది" అని వినియోగదారుల ఆవేదన

**చేవెళ్ల, సెప్టెంబరు 24(ప్రజా జ్యోతి):** కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం చేవెళ్లలో ప్రజలు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. నెలలు గడుస్తున్నా కొత్త కనెక్షన్లు అందుబాటులోకి రాకపోవడంతో కొత్తగా పెళ్లైన జంటలు, కుటుంబ అవసరాల కోసం కనెక్షన్ తీసుకోవాలనుకునే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏడు నెలలుగా కొత్త కనెక్షన్ల జారీ నిలిచిపోవడంతో తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫిబ్రవరి తర్వాత నిలిచిన జారీ**

ఫిబ్రవరి వరకు కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, ఆ తర్వాత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడటంతో కొత్త కనెక్షన్ల జారీని నిలిపివేశారని వినియోగదారులు చెబుతున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పరిస్థితిలో మార్పు లేకపోవడంతో కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని వాపోతున్నారు. దీంతో కొత్తగా పెళ్లైన వధూవరులు కొత్త కాపురంలో వంటగ్యాస్ కనెక్షన్ లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొంటున్నారు.

**పెరిగిన కుటుంబ అవసరాలు**

ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ప్రతి కుటుంబానికి నిత్యావసరంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో కొత్త కనెక్షన్ల జారీ నిలిచిపోవడంతో ఇబ్బందులు మరింత పెరిగాయని ప్రజలు అంటున్నారు. కుటుంబంలో సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉన్న ఇళ్లలో సిలిండర్ అవసరం అధికంగా ఉంటుందని, ఒక్క కనెక్షన్‌తో అవసరాలు తీర్చుకోవడం కష్టంగా మారుతోందని చెబుతున్నారు. వంటగ్యాస్ కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**'ఎప్పుడు ఇస్తారో తెలియదు'**

కొత్త కనెక్షన్ కోసం ఎప్పటి నుంచి ఎదురుచూస్తున్నా స్పష్టమైన సమాచారం లభించడం లేదని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. "కనెక్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పేవారే లేరు.. అవసరం మాత్రం రోజురోజుకూ పెరుగుతోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కొత్తగా పెళ్లైన కుటుంబాలకు ఈ సమస్య తీవ్రంగా ఉందని చెబుతున్నారు. కొత్త కాపురం ప్రారంభించిన వారికి గ్యాస్ కనెక్షన్ లేకపోవడం ఇబ్బందికరంగా మారిందని పేర్కొంటున్నారు.

**వెంటనే పునఃప్రారంభించాలి**

ఏడు నెలలుగా కొత్త కనెక్షన్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజల ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం, సంబంధిత చమురు సంస్థలు పరిగణనలోకి తీసుకోవాలని చేవెళ్ల ప్రజలు కోరుతున్నారు. కొత్త కనెక్షన్ల జారీని వెంటనే పునః ప్రారంభించి అర్హులైన కుటుంబాలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నెలల తరబడి కనెక్షన్ కోసం ఎదురుచూసే పరిస్థితికి స్వస్తి పలికి, ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్యాస్ సరఫరా వ్యవస్థను అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

# సరూర్ నగర్ చెరువు కట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో సూచించారు. గురువారం సరూర్ నగర్ చెరువు కట్ట వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, విగ్రహాల తరలింపు, వాహనాల రాకపోకలు, పారిశుధ్యం తదితర ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.నిమజ్జన ప్రాంతంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి నిమజ్జనం పూర్తయిన అనంతరం పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన బారికేడ్లు, లైటింగ్



తదితర ఏర్పాట్లను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో సూచించారు. ఆయన వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నల్లగండ్ల, పటేల్ చెరువు సరస్సుల్లో పనులను పరిశీలించిన సీఎంసీ కమిషనర్

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ నల్లగండ్ల చెరువు,పటేల్ చెరువు వద్ద కొనసాగుతున్న ఎస్ ఎన్ డి పి పనులను ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్,చీఫ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. పనుల అమలులో ఎదురవుతున్న మిస్సింగ్ లింకులు, కల్వర్టులు, భూసేకరణ మరియు ఇతర క్షేత్రస్థాయి అవసరాలకు సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించారు. ఆయా ప్రాంతాల్లో పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు.పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన అదనపు అవసరాలకు అనుగుణంగా అదనపు బడ్జెట్ ప్రతిపాదనలను కూడా తదనుగుణంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.



కొనసాగుతున్న ఎస్ ఎన్ డి పి పనుల అమలులో అన్ని సంబంధిత బృందాలు సమన్వయంతో పనిచేస్తూ,పెండింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించి పనుల్లో సకాలంలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

# శివ కళ్యాణ్ చార్యు నివాసంలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



బోయిన్ పల్లి, సెప్టెంబర్ 24.(ప్రజా జ్యోతి): శివ కళ్యాణ్ చార్యు నివాసంలో ప్రతిష్ఠించిన "శివ్కా రాజా గణేశ" నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం 5 గంటలకు గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడిని నిమజ్జనానికి తరలించే ముందు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళహారతులు సమర్పించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు."గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా" అంటూ భక్తుల నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది. శివ కళ్యాణ్ చార్యు ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించారు.

# తెలంగాణ గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన

స్టాప్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కల్నల్ హెర్పాల్ సింగ్ గ్రేవల్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం 24 సెప్టెంబర్, 2026 న ఎస్కీ కన్వెన్షన్ సెంటర్ సందర్శించిన సందర్భంగా పూల బొకేతో స్వాగతశీ పలుకుతున్న ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కల్నల్ హర్‌పాల్ సింగ్ గ్రేవల్. శ్రీరామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నిర్వహించిన మిషన్ 10వ తరగతి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రతిభావంతులైన 10వ తరగతి విద్యార్థులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల రూ.2.20 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు.

# ప్రశాంత్ నగర్ గణనాథ మండపంలో మహా అన్నసమారాధన

చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 2500 మందికి అన్న ప్రసాద వితరణ...



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 2500 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు



సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చింతకింది గోవర్ధన్ గౌడ్ తెలిపారు.ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించానని అన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ,లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ,గోపి నగర్ బజరంగ్ యూత్ గణనాథ మండపాల వద్ద వెయ్యి మంది చొప్పున ఇప్పటికే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. ప్రశాంత్ నగర్ కాలనీ గణనాథ మండపం వద్ద 2500 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు అవకాశం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పరిసర కాలనీల ప్రముఖులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేంద్రీయ సాగుతో నేల ఆరోగ్యం.. రైతుకు మేలు

**నాగర్‌కుంటలో రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో సర్పంచ్ పాలమాకుల మల్లయ్య**




**నాగర్‌కుంట, సెప్టెంబర్ 24:** షాబాద్ మండలంలోని నాగర్‌కుంట గ్రామంలో వెల్స్ పన్ ఫౌండేషన్ సహకారంతో, జనవికాస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (జీఎ=ఙూ) ఆధ్వర్యంలో రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, వాటి ప్రయోజనాలు, సాగు ఖర్చుల తగ్గింపు, నేల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.సేంద్రీయ వ్యవసాయ నిపుణులు జి. శ్రీకాంత్ మాట్లాడుతూ.. జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, దశపర్ణి కషాయం వంటి సహజ వ్యవసాయ ద్రావణాల తయారీ, వినియోగ విధానాలను రైతులకు వివరించారు. వీటి వినియోగంతో నేల సారాన్ని, సేంద్రియ కార్బన్‌ను పెంచడంతో పాటు పంట ఆరోగ్యాన్ని మెరుగుపరచి సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు.వెల్స్ పన్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించే విధానం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ ఉత్పత్తులకు పెరుగుతున్న మార్కెట్ డిమాండ్‌పై వివరించారు. సేంద్రీయ ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించే అవకాశాలు, మార్కెటింగ్ అనుసంధానాలు, రైతుల ఆదాయాభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య, వెల్సపాన్ కోఆర్డినేటర్ బద్రి, జీఎ=ఙూ జఙూ శ్రీ సంపత్ కుమార్, ఆర్గానిక్ ఎక్స్‌పర్ట్ శ్రీ శ్రీకాంత్, సిబ్బంది రామకృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపు, రసాయన రహిత వ్యవసాయం, సేంద్రీయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడం, రైతుల జీవనోపాధిని అభివృద్ధి చేయడం కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా నిర్వాహకులు తెలిపారు.

# రెడ్ క్రాస్ ఎన్నికల్లో ప్రభాకర్ రెడ్డి ప్యానల్ నామినేషన్లు

**సేవా కార్యక్రమాల విస్తరణే లక్ష్యం: శ్రీరామ్ నగర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి**

**మొయినాబాద్ :సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా శాఖ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్యానల్ సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రభాకర్ రెడ్డితో పాటు మరో 14 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పించారు. మొత్తం 15 మంది సభ్యులతో కూడిన ప్యానల్ ఎన్నికల బరిలో నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో తమ ప్యానల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అత్యవసర వైద్య సహాయం అందించడం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపట్టడం, పేదలు మరియు అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత బలోపేతం చేసి, సేవా కార్యక్రమాలను గ్రామాలు, మండలాల స్థాయికి విస్తరించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సేవాభావం, పారదర్శకత, సమన్వయంతో సంస్థను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, దాతలు, ప్రజల సహకారంతో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.
నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ప్రభాకర్ రెడ్డి, అంజిరెడ్డి, పసుల నరసింహ యాదవ్, జంగయ్య, రంగన్న గౌడ్, కరెడ్ల నరేందర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రవీణ, వెంకటేష్ గౌడ్, ధారావత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జానకమ్మ, వెంకన్న బాబు ఉన్నారు. కార్యక్రమంలో ప్యానల్ సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు,






# దుర్గం చెరువులో రంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం



**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువకులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని "జై బోలో గణేష్ మహారాజ్‌కి జై" అంటూ నినాదాలు చేస్తూ గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్యమోహన్, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీ కుశల్ కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

**లడ్డూ వేలంలో భారీ ధర**

గణేష్ లడ్డూ వేలం పాటలో మొదటి లడ్డూను మానేయ్య రూ.50 వేలకు దక్కించుకున్నారు. రెండో లడ్డూను కడిచర్ల లక్ష్మి రూ.8,600కు కైవసం చేసుకున్నారు. లడ్డూ వేలంలో పాల్గొన్న వారిని కాలనీవాసులు అభినందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయం ముల్ల మహేందర్, కార్యదర్శి తంగిడిపల్లి నరసింహులు ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఆటపాటలతో నిమజ్జన వేడుకలను నిర్వహించారు. గ్రామస్తులంతా ఐక్యంగా పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.





# ఓటర్ల మ్యాపింగ్‌లో పొరపాట్లకు తావులేదు

**ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి**

**ఎన్నికల అబ్జర్వర్ ఇళంబర్తి**



**వికారాబాద్ (ప్రతినిధి, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి):** ఓటర్ల మ్యాపింగ్, ఎన్యూమరేషన్ నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఓటర్ల జాబితా సవరణ అబ్జర్వర్ ఇళంబర్తి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం వికారాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఓటర్ల మ్యాపింగ్ పురోగతి, ఓటర్ల సంఖ్య, ఎన్యూమరేషన్ నోటీసుల జారీ, పెండింగ్ అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి సరైన విధంగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ నోటీసులు నిర్ణీత విధానంలో అందజేయడంతో పాటు, వాటికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. సందేహాలు, అభ్యంతరాలు, సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల అభ్యంతరాలపై క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అబ్జర్వర్ అలంపల్లి ప్రాంతంలోని పీఎస్ నంబర్లు 169, 170తో పాటు మోతీనగర్ కాలనీలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో పీఎస్ నంబర్లు 150, 151, 152 పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి ఓటర్ల జాబితాలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2022 ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎస్ఐఆర్‌లో కనిపించడం లేదని, కొందరి వయస్సు, పుట్టిన తేదీ తదితర వివరాల్లో సమస్యలు ఉన్నాయని రాజకీయ పార్టీల ప్రతినిధులు అబ్జర్వర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన పత్రాలను సేకరించి పరిష్కరించాలని ఆయన సూచించారు. బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇళంబర్తి సూచించారు. ఓటర్ల మ్యాపింగ్, ఎన్యూమరేషన్ నోటీసుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, డీఆర్వో స్వర్ణలత, ఆర్డీఓ వాసుచంద్ర, తాండూర్ ఆర్డీఓ అనిత, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారి నెమత్ హోలీ, బీఎల్ఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నివారణ చేయాలి బద్దం కొండల్ రెడ్డి




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** జాతీయ సేవ దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ కోసం గురువారం పాపిరెడ్డి నగర్ చాయి సాపుల వద్ద స్టీల్ జేగ్స్ 2 రెండు.. వాటర్ గ్లాసులు 2 రెండు.. టీ గ్లాసులు 24 చొప్పున మూడు సాపుల వారికీ స్టీల్ పాత్రలు వీరికి ఉచితంగా పంపిణి చేసాం మా ట్రస్టు ద్వారా గతంలో కూడా ప్లాస్టిక్ నివారణ కోసం గన్ని బ్యాగులను 18 వేలు ప్రత్యేంకంగా తయారు చేయించు లింగంపల్లి కూరగాయల మార్కెట్ యందు. పాపిరెడ్డి నగర్ కూరగాయల మార్కెట్ యందు. వివిధ బస్తిలలో ఉచితంగా పంపిణి చేయడం జరిగినది ఈ రోజు ఈ కార్యక్రమం లో రాఖీూ శివ. ఈ ప్రాంత పారిశుధ్య కారిమీకులు. బస్తి వాసులు కళ్యాణ్. నాగేష్ తదితరులు పాల్గొన్నారు.. ప్లాస్టిక్ నివారనే ద్వేయంగా మేము పని చేయడం జరుగుతుంది మీరు కూడ ప్లాస్టిక్ నివారణ కోసం అందరం కృషి చేయూదాం అనీ ప్రతింగా చేయడం జరిగింది

# సూర్యనగర్ ఫేజ్--2లో భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం



**అల్వాల్ సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)** సూర్యనగర్ కాలనీ ఫేజ్--2 గణేష్ మండపం వద్ద గురువారం సత్యనారాయణ స్వామి వ్రతం, అన్నప్రసాద కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఆర్డీవో టి. శ్యామ్ ప్రకాష్, అల్వాల్ డీసీ భోగేశ్వర్, ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అల్వాల్ మండల డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, మాజీ జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కుల జ్యోతి గౌడ్, కాలనీ అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు జగన్, అంజన్న, కోశాధికారి నాగేశ్వర్, మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు, స్థానికులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూపాల్, మారుళి, అడ్వకేట్ శ్రీనివాస్‌రావు, లక్ష్మీపతి, శ్రీనివాస్, శ్యామయ్య (హెచ్ఎం), నరేందర్‌రెడ్డి, శ్రీష, అనంతమ్మ, జయమ్మ, సులోచన, శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మా లక్ష్యం

**చైర్మన్ జాం రవి**

**మున్సిపాలిటీలో రూ. 12.5 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**





**శామీర్ పేట్, సెప్టెంబర్ 24,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిది లోని 3,5,8,21 వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.12.5 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ,మరియు వాటర్ లైన్ నిర్మాణ పనులకు గురువారం స్థానిక కౌన్సిలర్ లతో కలిసి చైర్మన్ జాం రవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ....... ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మా లక్ష్యమని, వార్డుల అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామన్నారు. లక్ష్మాపూర్ లోని 3వ వార్డులో రూ.2.5 లక్షలు, 5వ వార్డులో రూ. 2.5 లక్షలు, ఉద్దెమర్రి 8వ వార్డులో రూ. 5లక్షలు, 21వ వార్డులో రూ. 2.5 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చైర్మన్ జాం. రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ మున్సిపల్ డిఈ స్పూర్తి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్,8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లతా, పెద్దిరెడ్డి శ్రీలత వెంకటరెడ్డి,రాజిగల్ల లతా, గౌంది శ్రీవాణి వైద్యనాథ్,చిన్నలచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు, తునికి వెంకటేష్,పట్ట బాల్ నర్సింహా, శ్రీనాథ్, సామల రామకృష్ణ రెడ్డి, కంది రాంరెడ్డి,భూపాల్,వెంకట నరసింహారెడ్డి, వెంకటేష్, ముంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డూకు రూ.13.05 లక్షలు!

**బండారి కుటుంబం సొంతం**

**మహిళల దాండియాలు, యువకుల నృత్యాలతో వైభవంగా నిమజ్జనం**





**చేవెళ్ల, సెప్టెంబరు 24 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో రెడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ వేలంపాట ఉత్సాహంగా సాగింది. భక్తులు పోటీపడి వేలంలో పాల్గొనగా.. బండారి కుటుంబ సభ్యులు రూ.13.05 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుని లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని బండారి కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం మహిళలు దాండియాలు ఆడుతూ సందడి చేయగా, యువకులు నృత్యాలతో ఉత్సాహాన్ని నింపారు. డప్పులు, నృత్యాలు, భక్తిగీతాలతో నిమజ్జనోత్సవం సందడిగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది

**దానం అనర్హతపై కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ**

**స్పీకర్ తన నిర్ణయం పై ప్రజలకు సమాదానం చెప్పాలి**

**డా. మెతుకు ఆనంద్**




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పుతో వాస్తవాలు మరింత స్పష్టమయ్యాయని బీఆర్ఎస్ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ అనంతరం కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించగా, తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆ తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందని, హైకోర్టు నిర్ణయంలో జోక్యం చేసుకునేందుకు కారణం లేదని స్పష్టం చేసిందని ఆనంద్ తెలిపారు. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన పరిస్థితి ఏర్పడిందన్నారు.స్పీకర్ నిర్ణయంపై ప్రశ్నలు : దానం నాగేందర్ అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు పక్కన పెట్టిందని ఆనంద్ అన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోకపోవడంతో స్పీకర్ నిర్ణయంపై ప్రజల్లో తలెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు."బీఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన విషయాన్ని ఎలా సమర్థించుకుంటారు.? పార్టీ మార్పుపై ప్రజలకు దానం నాగేందర్ సమాధానం చెప్పాలి" అని ఆనంద్ ప్రశ్నించారు.ప్రజల తీర్పు కోసం వెళ్లాల్సిందే : అధికారం, పదవులు శాశ్వతం కాదని, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని ఆనంద్ అన్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయిన నేపథ్యంలో తదుపరి ఎన్నికల ప్రక్రియకు మార్గం ఏర్పడిందని పేర్కొన్నారు. న్యాయస్థానాల తీర్పులను గౌరవించాలి. రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడాలి. ఇక ఖైరతాబాద్ ప్రజల ముందుకు వెళ్లి ప్రజల తీర్పును కోరాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.

# మోమిన్‌పేట్ పీఏసీఎస్‌కు కొత్త పాలకవర్గం..
# రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు!

**చైర్మన్‌గా నరోత్తం రెడ్డి.. వైస్ చైర్మన్‌గా మల్లారెడ్డి ప్రమాణ స్వీకారం**




**మోమిన్‌పేట్: సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా నరోత్తం రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లు, రైతులు పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన వైస్ చైర్మన్‌గా మల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా డప్పు సుక్కమ్మ, సరోజనమ్మ, వెంకటేశం, కిష్టయ్య, చంద్రయ్య, ప్రభాకర్, కిష్టా రెడ్డి, దుర్గాప్రసాద్ రెడ్డి, సత్యప్రసాద్ గౌడ్, నౌషా నాయక్, మధుకర్ రెడ్డిలు బాధ్యతలు స్వీకరించారు.

నూతన పాలకవర్గం మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, సహకార సంఘం ద్వారా రైతులకు అందాల్సిన సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పీఏసీఎస్ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సంఘం అభివృద్ధికి సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, సహకార సంఘం కార్యదర్శి యం.శేఖర్ ,సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అజీజ్‌నగర్‌లో విషాదం.. రోడ్డు ప్రమాదంలో యువ నాయకుడు మృతి

**మహేందర్ రెడ్డి మృతదేహానికి రంజిత్ రెడ్డి, భీమ్ భరత్ నివాళులు**

**కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**





**మొయినాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు తూర్పు మహేందర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం ఉదయం మహేందర్ రెడ్డి మృతి చెందిన విషయం తెలియడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణవార్త తెలుసుకున్న వెంటనే చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి, పామెన భీమ్ భరత్ అజీజ్‌నగర్‌కు చేరుకుని మహేందర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహేందర్ రెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యువతతో కలిసి పనిచేసేవారని తెలిపారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, పార్టీ శ్రేణులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విక్రం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మానయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని మహేందర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపారు,

# లేబర్ కార్డులతో అసంఘటితరంగ కార్మికులకు మేలు

**సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి**

**స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లేబర్ కార్డుల పంపిణీ**

**120 మంది కార్మికులకు లేబర్ కార్డుల అందజేత**

**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** గున్‌గల్‌లో సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అంకిత స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో కార్మికులకు లేబర్ కార్డులు (శ్రామిక్ కార్డులు) పంపిణీ చేశారు. మొత్తం 120 మంది కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ లేబర్ కార్డులతో కార్మికుల పొందే ప్రయోజనాలను వివరించారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల సంక్షేమానికి లేబర్ కార్డులు ప్రయోజనకరంగా, మేలుగా ఉంటాయని తెలిపారు. దురదృష్టవశాత్తు ప్రమాదాల బారిన పడిన, అనారోగ్యం బారిన పడిన వారికి లేబర్ కార్డులతో ఉచిత వైద్యం అందడంతో పాటు ఇతర ప్రయోజనాలు వర్తిస్తాయన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగపడుతున్న లేబర్ కార్డులను కార్మికులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్ కుమార్, కోఆర్డినేటర్‌లు బ్రహ్మం, శ్రావణి పాల్గొన్నారు.




# పోలీసుల అదుపులోకి పేకాట రాయుళ్ళు

**3 సెట్ల పేకలు, రూ. 23 వేల నగదు, 9 మొబైల్స్, 73 వేల ట్రాన్సాక్షన్స్ సీజ్**

**వివరాలు వెల్లడించిన సీఐ నందీశ్వర్ రెడ్డి**

**నక్కగుట్టతండా సమీపంలో పేకాట ఆడిన 9 మంది**



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట దందా కొనసాగింది. పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నారు. గురువారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. నక్కగుట్ట తండా శివార్లలోని సెంచరీ గార్డెన్ సమీపంలో కోళ్ల ఫారం వద్ద 9 మంది పేకాట రాయుళ్లు పందాలు కాస్తూ పేకాట ఆడుతున్నారు. విశ్వసనీయ పక్కా సమాచారం మేరకు విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే పేకాట స్థావరంపై దాడులు చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఎం. శ్రీకాంత్ రెడ్డి, టీ ప్రవీణ్ కుమార్, జే నాగరాజు, డి వినోద్ రెడ్డి, ఎండి అబ్దుల్ ఖాదీర్, జయరాజ్, ఆర్. బిచ్యా, కే. నారాయణ సిహెచ్. రమేష్ బాబు (9 మంది) పేకాట ఆడుతున్న వారిగా గుర్తించినట్లు చెప్పారు. వారి వద్ద నుండి 3 సెట్ల పేకాట ముక్కలు, రూ.23,990 నగదు, 9 మొబైల్ ఫోన్లు రూ. 73 వేల ట్రాన్సాక్షన్ సీజ్ చేసినట్లు వెల్లడించారు.

# అట్టహాసంగా వినాయక నిమజ్జన మహోత్సవం



**యాలాల్ సెప్టెంబర్ 24ప్రజా జ్యోతి** నా భూతో నా భవిష్యత్ అన్న విధంగా వినాయక నిమజ్జనోత్సవం మండల పరిధిలోని సంగం లో ఘనంగా సాగింది. మండల పరిధిలోని సంఘం మూడో వార్డులో నెలకొల్పిన విగ్నేశ్వర స్వామి 11 రోజుల పూజలు అందుకొని గంగమ్మ ఒడిలో నిమజ్జనానికి బయలుదేరారు. మాజీ సర్పంచ్ ఊరు బయట శ్రీలత, టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ లాలు ముదిరాజ్, ఊరి బయట ప్రశాంత్, మాధవ్, సందీప్ తదితరులు విగ్నేశ్వర స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. అంగరంగ వైభవంగా సాగిన నిమజ్జనోత్సవం డీజే సౌండ్ ల మధ్య, వేద పండిత పురోహితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా సాగింది. గ్రామ యువత నిమజ్జనోత్సవం లో డప్పు చప్పుళ్ల మధ్య వేసిన చెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ మహోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# జిన్నారం గ్రామంలో ఘనంగా గణపతి నిమర్జనం



**కోటపల్లి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలో ని జిన్నారం గ్రామంలో వినాయయక నిమర్జనం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ హుస్సేన్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల నుండి గ్రామంలో ప్రతి ఒక్కరు ఎంతో సంతోషంతో కుల మతాలకు తావు లేకుండా యువకులు పెద్దలు మహిళలు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు అని అన్నారు, తొమ్మిది రోజులనుండి పూజలు అందుకున్న వినాయకుడి చేతిలోని లడ్డును వేలం లో గ్రామానికి చెందిన యువకుడు ఎం డి సల్లవుద్దీన్ 11000/- రూపాయలకు దకించుకోవడం జరిగింది అని అన్నారు.

# చేయూత పెన్షన్లకు క్షేత్రస్థాయి పరిశీలన

**వెరిఫికేషన్ అధికారి ఆహాసనుద్దీన్**



**బంట్వారం 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో చేయూత పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరుకు సంబంధించి మండల కేంద్రంలోని సూపరిడెంట్ వెరిఫికేషన్ అధికారి ఆహాసనుద్దీన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన గురువారం ప్రారంభించారు, దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి ఆదాయ వనరుల జీవనోపాధి, సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తూ దరఖాస్తుల్లో పేర్కొన్న సమాచారం వాస్తవ పరిస్థితులతో సరిపోల్చి చూస్తున్నారు, అర్హతల నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతుండటంతో కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, పాల్గొన్నారు.

# మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధ సంక్షేమ శాఖ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు 2026





**ఉప్పల్,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయెవృద్ధుల దినోత్సవం 2026 వేడుకలు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో 24.09.2026 నుండి 01.10.2026 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రములో బాగంగా, జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) ఫైజాన్ ఆహ్మద్ అద్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది , ఈ కార్యక్రములో జిల్లా సంక్షేమ ఆధికారి శారద, డి ఆర్ డి ఏ సాంబశివ రావు, డీఈవో రేణుక దేవి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబెర్స్ డి డబ్ల్యు ఓ ఆఫీస్ స్టాఫ్, ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు “వాకలపూడి రంగరాయ ప్రసాద్” జన్మదిన వేడుకలు

ముఖ్యఅతిథులుగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )** నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయ ప్రసాద్ జన్మదిన వేడుకలు నిజాంపేట్ హిల్ కౌంటీలోని వారి నివాసంలో ఘనంగా జరుగగా ఈ జన్మ దిన వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై రంగరాయ ప్రసాద్ శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తాడిపర్తిలో గ్రామంలోని విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హైదరాబాద్ గిఫ్ట్ ఫార్మాసిటీ పిఎస్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ గేమ్స్, డ్రగ్స్, మద్యపానానికి దూరంగా ఉండాలని మంచి మార్గంలో నడుస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలం రాములు, వార్డు మెంబర్ యూసుఫ్ పఠాన్ మొతకని మంజుల, విఘ్నేశ్వర యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూరారం లక్ష్మీనగర్‌లో పర్యావరణ పరిరక్షణకు వినూత్న సంకల్పం -- గణేష్ నిమజ్జన మట్టితో మొక్కలకు పోషణ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )** సూరారం గ్రామం లక్ష్మీ నగర్ కాలనీ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేడ్చల్ జిల్లాలో నవరాత్రులు పూజించి కాలనీవాసులందరూ అధ్యక్షులు శ్రీమతి అమృతారెడ్డి, కార్యదర్శి శంకర్రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరూ వారి చేతుల మీదుగా నీటితో కరిగించి అట్టి మట్టిని ఇంటి వద్ద పూల మొక్కలకు పెరటిలో చెట్లకు వేయడం ఆనవాయితీ పర్యావరణాన్ని, కాపాడుకుంటూ, నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు వాడమని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తీస్తామని మా పిల్లలకు ఈత ఒక సాధన అని తెలియపరుస్తూ ఈత నేర్పిస్తామని రవీందర్ అన్న సాక్షిగా ప్రమాణం చేయడం జరిగింది . ఇది చూసినవారు ఆశ్చర్యపోతూ ఇలాంటి సూచనలు చేయడం చాలా అరుదు కావున రవీందర్ చెప్పింది అక్షరాల నిజమని భవిష్యత్తులో నీటి దొంగలు వచ్చి ఇంట్లో బిందెలెత్తికే ప్రమాదం ఉందని రవీందర్ చెప్పడంతో మేమంతా ఆలోచించమని కాలని ప్రజలు అనుకోవడం మనం తప్పనిసరిగా ఇంకుడు గుంతలు తీసుకుందామని ముచ్చటించుకోవడం చాలా మంచి పరిణామం

# ఇనాంగుడాలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి అనురాధ




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని ఇనాం గుడా లో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను ఎల్బీనగర్ జోన్ డిసిపి బి.అనురాధ విచ్చేసి స్వయంగా పర్యవేక్షించారు. గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. డీసీపీ అనురాధ వెంట అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొని వివిధ శాఖలకు చెందిన సిబ్బందిని అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించేందుకు ఈరోజు ఒక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ముఖ్య కార్యక్రమానికి ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ ముఖ్య అతిథిగా విచ్చేయాలని అబ్దుల్లాపూర్మెట్ సర్పంచ్ విజయ శ్రీశైలం గౌడ్, అనాజ్ పూర్ సర్పంచ్

# గణనాథుని కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ

తొలి లడ్డూ లక్ష 80 వేలకు కరికే సత్యనారాయణకు

రెండోది 80వేలకు కరికే శ్రీనివాస్ సొంతం



**చేవెళ్ల, సెప్టెంబరు 24 (ప్రజా జ్యోతి):** గణనాథుని కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఆకాంక్షించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు దేవుని ఎర్రవల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంపాటలో ఆమె పాల్గొన్నారు. భక్తులు ఉత్సాహంగా వేలంలో పాల్గొనడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. వేలంపాటలో తొలి లడ్డూను కరికే సత్యనారాయణ రూ.1,80,001లకు కైవసం చేసుకున్నారు. రెండో లడ్డూను కరికే శ్రీనివాస్ రూ.80,001లకు దక్కించుకున్నారు. వేలంపాటలో లడ్డు నువ్వు సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

ఎంపీడీవో రాధారాణి




**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని గ్రామాల్లో ఎంపీడీవో రాధారాణి అభివృద్ధి పనులు పరిశీలించారు. మేడిపల్లిలో, మల్కిజుగూడలో సర్ ప్రక్రియను, పెన్షన్ల పరిశీలన, ఫారం పాండ్స్, బోర్లలో నీటిమట్టాలను పరిశీలించారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఇంటింటా తిరుగుతూ పరిశీలించారు. ఓటర్ల నమోదు (సర్) ప్రక్రియలో అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పూర్తి వివరాలతో వాటిని సమర్థించాలన్నారు. గ్రామాల్లో రైతులంతా తమ వ్యవసాయ పొలాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుందన్నారు. రైతులంతా ఇంకుడు గుంతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# ఘనంగా శివపార్వతి యూత్ అసోసియేషన్ గంగా హారతి



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి భవానీనగర్‌లో శివపార్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేసరి మహేష్ నేతృత్వంలో గంగా హారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు భక్తిశ్రద్ధలతో గంగా హారతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, శివపార్వతి యూత్ అసోసియేషన్ సభ్యులు, యువత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి వాతావరణంలో నిర్వహించిన గంగా హారతికి స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నూతన సొసైటీ డైరెక్టర్‌కు ఘన సన్మానం

బషీరాబాద్ మండల కేవీపీఎస్ అధ్యక్షుడు వెంకటేష్,

మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింహులు



**బషీరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండలంలోని సొసైటీ నూతన డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొనిగేరి నర్సింలును పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. బషీరాబాద్ మండల కేవీపీఎస్ అధ్యక్షుడు కే. వెంకటేష్, మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింహులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బసంత్ భరత్ గురువారం నర్సింలుకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ నర్సింలు మాట్లాడుతూ తనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కేవీపీఎస్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింహులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బసంత్ భరత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ం

# తడి--పొడి చెత్త వేరు చేస్తేనే స్వచ్ఛ గ్రామం..

లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం



**పరిగి/ కుల్కచర్ల, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో గురువారం తడి--పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ గ్రామస్తులకు స్వచ్ఛత ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్‌కు అందించాలని సూచించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా గ్రామాన్ని ఆరోగ్యవంతమైన క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్గా తీర్చిదిద్దవచ్చన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగానూ సేవలందిస్తున్న సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ గ్రామ పరిశుభ్రత కోసం చేస్తున్న కృషిని గ్రామ ప్రజలు అభినందించారు. గ్రామంలో చెత్త నిర్వహణపై అవగాహన పెంపొందించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వరుణ్ కుమార్, వార్డు సభ్యురాలు చంప్లీ బాయి, తాండావాసులు మధ్యా నాయక్, మోతీలాల్ నాయక్, చిట్యా నాయక్, మన్యా నాయక్, మేగ్లీ బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్కతలలో రాజకీయ ఆసక్తి రేపిన భేటీ.. కట్టెల మల్లేష్‌కు బహుజన సమాజ్ పార్టీ ఆహ్వానం!

సానుకూలంగా స్పందించిన అంబేద్కర్ ప్రజా సంఘం వ్యవస్థాపకుడు.. త్వరలో నిర్ణయం



**మోమిన్‌పేట్. సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండలం ఎన్కతల గ్రామంలో అంబేద్కర్ ప్రజా సంఘం వ్యవస్థాపకులు కట్టెల మల్లేష్‌ను బహుజన సమాజ్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలవడం స్థానికంగా ఆసక్తిని రేపింది. ఈ సందర్భంగా కట్టెల మల్లేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, బహుజన సమాజ్ పార్టీలోకి రావాలని నేతలు ఆహ్వానించారు. బహుజన సమాజ్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయాలని నేతలు కోరారు. పార్టీ నేతల ఆహ్వానంపై కట్టెల మల్లేష్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో జోన్ ఇన్‌చార్జి అంతటి నాగన్న, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి సయ్యద్ అమీర్, కొడంగల్ అసెంబ్లీ ఇన్‌చార్జి యు. రమేష్ బాబు, వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మహేందర్, కొడంగల్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశం, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ప్రమాదకర విద్యుత్ వైర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**ఐదు నెలలుగా విన్నవిస్తున్నా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులపై సాయిజెన్ శేఖర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం**

**ఉప్పల్,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** నాచారం ప్రధాన రహదారిపై జాన్సన్ గ్రామర్ స్కూల్‌కు వెళ్లే మలుపు వద్ద, శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలోని కె జె ఎన్ రెడ్డి భవనం మొదటి అంతస్తు బాల్కనీకి అత్యంత సమీపంలో ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు ఉండటం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాల్కనీకి ఆనుకుని ఉన్న ఈ విద్యుత్ వైర్లు ప్రజలకు, భవనంలో నివసించే వారికి, రహదారిపై రాకపోకలు సాగించే వారికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించాలని గత ఐదు నెలలుగా నాచారం ఎలక్ట్రికల్ ఏఈ నాగరాజును పలుమార్లు కలిసి విన్నవించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ వైర్లకు షార్ట్ సర్క్యూట్ లేదా ప్రమాదవశాత్తు వ్యక్తులు తగలకుండా సేఫ్టీ పైపులు ఏర్పాటు చేయాలని, అవసరమైతే వైర్లను సురక్షిత దూరం లోకి మార్చేందుకు యాంగిల్స్/సపోర్టింగ్ ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినట్లు తెలిపారు.అయితే ప్రతిసారి “కాంట్రాక్టర్‌ను పంపిస్తాం, త్వరలో పనులు చేయిస్తాం”అంటూ హామీలు ఇవ్వడం తప్ప, సమస్యను పరిష్కరించలేదని సాయిజెన్ శేఖర్ పేర్కొన్నారు. ఒక దశలో కాంట్రాక్టర్ నంబర్ కూడా ఇచ్చారని, అనంతరం త్వరలోనే పనులు పూర్తిచేస్తామని చెప్పినా ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.”ప్రమాదం జరిగిన



తర్వాత స్పందించడం కాదు,ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశాన్ని నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం ఎంతవరకు సమంజసం?” అని సాయిజెన్ శేఖర్ ప్రశ్నించారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. టీజీస్పడీసీఎల్ సైతం విద్యుత్ లైన్ల సమీపంలో భద్రతా జాగ్రత్తలు పాటించా లని ప్రజలకు సూచిస్తోంది. ఈ సమస్యపై మరోసారి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేసి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను వెంటనే పరిశీలించి, అవసరమైన సేఫ్టీ పైపులు/సపోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఏ ఈ నాగరాజు కు వినతి పత్రంఇచ్చిన సాయిజెన్ శేఖర్ ఈ కార్యక్రమం లో విట్టల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# 22 జాబితా నుంచి కాలనీలను తొలగించిన సందర్భంగా కలెక్టర్ మౌనవను చౌదరికి అభినందనలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** చర్లపల్లి ,బీఎన్ రెడ్డి నగర్‌తో పాటు పలు కాలనీలను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో ఆయా కాలనీల వాసులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్--మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ని కలిసి సమస్యలను వివరించారు.22ఎ నిషేధిత జాబితా నుంచి కాలనీలను తొలగించడం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అయితే, కాలనీల వాసులకు ఇంకా ఎదురవుతున్న సమస్య లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా మున్సిపల్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, ఇంటి పర్మిషన్ల విషయంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.కాలనీ వాసుల సమస్య లను సానుకూలంగా విన్న జిల్లా కలెక్టర్ మనూ చౌదరి సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీల ప్రజలకు ఇబ్బందులు లేకుండా, వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.చర్లపల్లి ,బీఎన్ రెడ్డి నగర్‌తో పాటు పలు కాలనీలను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో ఆయా కాలనీల వాసులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్--మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ని కలిసి సమస్యలను



వివరించారు.22ఎ నిషేధిత జాబితా నుంచి కాలనీలను తొలగించడం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అయితే, కాలనీల వాసులకు ఇంకా ఎదురవుతున్న సమస్య లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా మున్సిపల్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, ఇంటి పర్మిషన్ల విషయంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.కాలనీ వాసుల సమస్య లను సానుకూలంగా విన్న జిల్లా కలెక్టర్ మనూ చౌదరి సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీల ప్రజలకు ఇబ్బందులు లేకుండా, వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కరాటే పోటీల్లో జివిఆర్ కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విద్యార్థుల కృషి,క్రమశిక్షణ శిక్షణకు నిదర్శనం...**

**క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి...**

**ప్రొఫెసర్ కె.దీప్లా**

**ఉప్పల్, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** ఎస్ జి ఎఫ్ హైద్రాబాద్ జిల్లా స్థాయి కరాటే సెలక్షన్స్ లో జివిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పతకాలను సాధించారు. అండర్ 14,17,19 వయస్సు బరువు విభాగాల్లో విద్యార్థులు అద్భుతంగా రాణించి స్వర్ణ, రజత,కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫసర్ కె.దీప్లా ముఖ్య అతిథిగా హాజరుకాగా, అవంతి డిగ్రీ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య ప్రత్యేక అతిథిగా జివిఆర్.కరాటే అకాడమీ వ్యవస్థాపకులు డైరెక్టర్ డా.జి.ఎస్. గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కె. దీప్లా మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు.క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలు పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.ప్రస్తుత కాలంలో విద్యార్థులు చదువుతో పాటు శారీరక దృఢత్వం మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని,అందుకు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిరంతర సాధన, క్రమశిక్షణ, గురువుల సరైన మార్గదర్శకత్వం తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విజయాలు




సాధించగలరని అన్నారు.చిన్న వయస్సు నుంచే విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడటంతో పాటు కఠిన పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కరాటే శిక్షణ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత,స్వీయ నియంత్రణ, ఆత్మరక్షణ నైపుణ్యాలు ఆత్మవిశ్వాసం పెరుగుతాయని చెప్పారు.జిల్లా స్థాయి పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విద్యార్థుల కృషి, క్రమశిక్షణ శిక్షణకు నిదర్శనమని ప్రొఫసర్ కె.దీప్లా అన్నారు.రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే పట్టుదలతో పోటీపడి విజయాలు సాధించి హైద్రాబాద్ జిల్లాకు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాల వెనుక నిరంతరం కృషి చేస్తున్న శిక్షకులు, తల్లిదండ్రులు జివిఆర్ కరాటే అకాడమీని అభినందించారు.

కె.దీప్లా డా.బి. లక్ష్మయ్య విజేతలైన విద్యార్థులకు పతకాలను అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని అకాడమీకి, జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బ్లాక్ బెల్ట్స్ అమృతరెడ్డి,గన సంతోషిణిరెడ్డి, అకాడమీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 10 అడుగులకు పైబడిన గణేశ విగ్రహాల తరలింపునకు క్రేన్ల ఏర్పాటు




**అల్వాల్ సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)** వినాయక నిమజ్జనం నేపథ్యంలో 10 అడుగులకు పైగా ఎత్తు ఉన్న గణేశ్ విగ్రహాలను మండపాల నుంచి వాహనాలపైకి సురక్షితంగా ఎక్కించేందుకు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో రెండు క్రేన్లను అందుబాటులో ఉంచినట్లు పోలీసులు తెలిపారు.10 అడుగులకు పైగా ఎత్తున్న గణేశ్ విగ్రహాలను తరలించేందుకు క్రేన్ అవసరమున్న మండపాల నిర్వాహకులు అల్వాల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. విగ్రహాలను సురక్షితంగా వాహనాలపైకి ఎక్కించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో క్రేన్లను వినియోగించుకోవచ్చని తెలిపారు.వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని అల్వాల్ పోలీసులు కోరారు.

# శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్

**గణనాథున్ని దర్శించుకున్న కంది శ్రవణ్ రెడ్డి**

**హబ్సీగూడ జీజీ కాలనీ శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో గణనాథుని ఏర్పాటు**

**ముఖ్య అతిథిగా విచ్చేసి గణనాథుడిని దర్శించుకున్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**





**ఉప్పల్, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:** హబ్సీగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీ (జీజీ కాలనీ) శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సుమన్ నాయక్, శంకర్ నాయక్, శరత్ నాయక్, గణేష్ నాయక్, గోపి కృష్ణ నాయక్ (సోను), వినయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ధర పలికిన ఏకదంతుని లడ్డూ

**రూ.1,01,116కు లడ్డూను దక్కించుకున్న బచ్చు సాయికిరణ్ గుప్తా**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )** జగద్గిరిగుట్ట చివరి బస్‌స్టాప్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులను ఆకట్టుకునేలా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ఏకదంతుని లడ్డూకు రికార్డు ధర పలికింది. రూ.1,01,116కు లడ్డూను జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా అల్లుడు బచ్చు సాయికిరణ్ గుప్తా దక్కించుకున్నారు. వేలం అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం గణనాథుడిని పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లి, కూకట్‌పల్లి ఐడియల్ చెరువులో నిమజ్జనోత్సవానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కమిటీ నిర్వాహకులు చెంచారపు భాస్కర్ రెడ్డి, కూరపాటి శ్రీరామరాజు, పాండాల శ్రీనివాస్ గౌడ్, జనముల జగన్మోహన్ ముదిరాజ్, రాజగిరి నరేష్ రెడ్డి, పోలేపల్లి శేషారెడ్డి, ఉప్పల రమేష్ గుప్తా, రేగూరి ప్రవీణ్ గుప్తా, కూరపాటి కరుణాకర్ రాజు, తేరాల రోహిత్ కుమార్, సరస్వతి నరేందర్ రాజు, బొగ్గుల సురేష్ ముదిరాజ్, బింగి శ్రీనివాస్ గౌడ్, రాము, బాలకృష్ణ, గణేష్, కూర పరుశురాం, పోలేపల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టర్ అజయ్ బెనర్జీకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు



**ఉప్పల్,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఏ డబ్ల్యు పి సి వరల్డ్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్--2026లో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకం సాధించిన అజయ్ బెనర్జీని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.అజయ్ బెనర్జీ సాధించిన ఈ విజయాలు మల్లాపూర్ ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి, భారతదేశానికి గర్వకారణమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. క్రీడాకారులు పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగితే అంతర్జాతీయ స్థాయిలో కూడా అద్భుత విజయాలు సాధించవచ్చని ఆయన అన్నారు.పవర్‌లిఫ్టింగ్ లో అజయ్ బెనర్జీ తన విజయాల పరంపరను కొనసాగిస్తూ రాబోయే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుల్మోహర్ గార్డెన్స్ జీ బ్లాక్ వాసులు ఎండీ ఉస్మాన్, దుర్గాప్రసాద్, అధ్యక్షుడు ధనాంజయ్ కులకర్ణి, లక్ష్మీ చరణ్, నూతన లక్ష్మీ, ప్రభాకర్, ముఖేష్ అగర్వాల్, సంజీత్, పవన్ శర్మ, వంశీ కృష్ణ స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, లింగాల రాజేష్ గౌడ్, రమణ, తదితరులు పాల్గొన్నారు

# అజీజ్ నగర్ ఘనంగా వినాయకుని నిమజ్జనం

అరుణోదయ యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డూకు భారీ డిమాండ్

వేలంపాటలో రూ.4 లక్షలకు దక్కించుకున్న తలారి దుష్యంత్ ముదిరాజ్



**మొయినాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో అరుణోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన ఊరేగింపులో గ్రామంలోని యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, గణపతి నామస్మరణతో అజీజ్‌నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు సైతం కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా అరుణోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో లడ్డూకు భారీ డిమాండ్ ఏర్పడగా, అజీజ్‌నగర్‌కు చెందిన తలారి దుష్యంత్ ముదిరాజ్ రూ.4 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడం సంతోషంగా ఉందని దుష్యంత్ ముదిరాజ్ తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులు, యువకులు కలిసి వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన నిమజ్జన కార్యక్రమంతో అజీజ్‌నగర్‌లో గణేష్ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి,

# యెన్కెపల్లి 11 వ రోజు భజన చేస్తున్న భక్తులు

ఘనంగా అన్నదాన కార్యక్రమం

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది 11 వ వర్డ్ కౌన్సిలర్ మద్యపాగు మహేష్





**మొయినాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మహాగణపతి వద్ద 11వ రోజు భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తూ గణనాథుడిని కొలుస్తున్నారు. గురువారం 11వ రోజు నిర్వహించిన భజన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులు భజనలు చేస్తూ గణనాథుడి నామస్మరణ చేశారు. భక్తుల గణపతి నామస్మరణతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు భోజన వసతిని కల్పించి అన్నదానం చేశారు. కార్యక్రమానికి హాజరైన భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మద్యపాగు మహేష్ మాట్లాడుతూ "అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది" అని అన్నారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప సేవ అని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా భక్తులు నిర్వహిస్తున్న భజనలు, అన్నదాన కార్యక్రమాలతో యెన్కెపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది,

# ఎల్మకన్న సహకారా సంఘం చైర్మన్ కు శుభాకాంక్షలు

రైతు పక్షపాతి పటేల్ జనార్దన్ రెడ్డి

పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటేష్

యూత్ కాంగ్రెస్ నాయకుడు జగదీష్



**తాండూరు సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం ఎల్మకన్న ప్రాథమిక సహకార సంఘం నూతన చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టనున్న పటేల్ జనరేటర్ రెడ్డి కి తాండూరు మండలం మిట్ట బాసుపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు జగదీష్,ఎల్మ కన్నా పిఎసిఎస్ డైరెక్టర్ చాకలి వెంకటేష్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పక్షపాతిగా పటేల్ జనార్ధన్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడు అని గుర్తు చేశారు. ఈరోజు తాండూరు పట్టణంలోని చల్లా గార్డెన్లో నూతన చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టనున్న పటేల్ జనార్ధన్ రెడ్డి రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలను నిస్వార్ధంగా అందించే నాయకుడు అన్నారు. ఒక నిజమైన రైతు నాయకుడుగా సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడనే నమ్మకమైన వ్యక్తి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ చేస్తున్న పి ఎసి ఎస్ తొలి చైర్మన్గా పటేల్ జనార్దన్ రెడ్డి చెరగని ముద్ర వేయన్నారని గుర్తు చేశారు.

# మెడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా డీజే నిర్వహణ

డీజే యాంప్లిఫైయర్ ఈక్వయిప్మెంట్ స్వాధీనం



**ఉప్పల్, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** బుధవారం రాత్రి సుమారు 21:00 గంటలకు, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడిటీ కాలనీలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కామన్ రోడ్డులో అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడ ఉన్న వ్యక్తిని ఆపి, డీజే నిర్వహణకు సంబంధించిన అనుమతి గురించి విచారించారు. అనుమతి లేకుండా డీజే నిర్వహిస్తున్న వ్యక్తి ప్రవీణ్ కుమార్, తండ్రి పేరు: విశ్వనాథ్, వయస్సు: 34 సంవత్సరాలుగా గుర్తించారు. సదరు వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించాడు.

ఈ విషయమై మేడిపల్లి పోలీసులు కేసు క్రైమ్ నెంబర్ 1371/26 నమోదు చేసి, అనుమతి లేకుండా వినియోగిస్తున్న డీజే యాంప్లిఫైయర్ ఈక్వయిప్మెంట్ ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింది

# భాద్రపద మాస పౌర్ణమి " శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయం"లో ప్రత్యేక పూజలు



**ఉప్పల్,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:** శనివారం భద్రపద మాస పౌర్ణమి సందర్భం గా ఉదయం 9.00 గంటలకు రుద్ర హోమం అనంతరం తీర్థప్రసాద వితరణ జరుగును రాత్రి 7:30 ని.లకు భజన అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది కావున మీరు తప్పక పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరు, ఉప్పోజి బలవంతా చారి తెలియజేశారు

# గణనాథుడి లడ్డూకు రూ.1.55 లక్షల ధర



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గంగాపుత్ర సంఘం నివాసి, పూస బాలకృష్ణ కుమారుడు పూస గోపీనాథ్ రూ.1.55 లక్షలకు గణనాథుడి లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని లడ్డూను సొంతం చేసుకునేందుకు పోటీ పడ్డారు.ఈ సందర్భంగా పూస గోపీనాథ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లడ్డూ వేలం కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం స్థానికులు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం

రూ.1.30 లక్షలకు లడ్డూను దక్కించుకున్న అశోక్‌రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని ఖానాపూర్‌లో వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రజక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేళతాళాలు, భక్తుల నినాదాల మధ్య వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన వేడుకల సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాట భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. పోటాపోటీగా సాగిన వేలంలో జోగనగారి అశోక్‌రెడ్డి రూ.1.30 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. గణేశుడి దివ్య ప్రసాదమైన లడ్డూను దక్కించుకోవడం ఆనందంగా ఉందని అశోక్‌రెడ్డి తెలిపారు. దీనిని తమ కుటుంబానికి వినాయకుడి ఆశీస్సులకు ప్రతీకగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజగని సింధూర వెంకటేష్, ఉప సర్పంచ్ నర్సమోళ్ల శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్, మోహన్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథుడి కృపతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు.

# అల్వాల్ లో కొనసాగుతున్న ఉద్యమకారుల దీక్షలు



**అల్వాల్, సెప్టెంబర్ 24: (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ సర్కిల్ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 8వ రోజుకు చేరుకున్నాయి. జేఏసీ చైర్మన్ పాటోళ్ల సురేందర్‌రెడ్డి అధ్యక్షతన కొనసాగుతున్న దీక్షా కార్యక్రమాన్ని హైదరాబాద్ జేఏసీ చైర్మన్, మాజీ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలో ముత్యాలు, అనిల్‌రాజ్, పి.రాజు, సత్తయ్య పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయకుండా, వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. దీక్షకు పుట్నాల కృష్ణ, ఏ.డి. దయాకర్, డోలి సుధీర్, శేరుపల్లి మల్లేష్, జానకిరెడ్డి, సతీష్, నగేష్ తదితరులు హాజరై సంఘీభావం తెలిపారు.

# మా భూములు మాకు కావాలి.ఎలాంటి పరిహారం వద్దు - జీఓ 240 వద్దు

రైతుల పక్షాన గళమెత్తిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:** మూసీ పరీవాహక అభివృద్ధి పథకంలో భాగంగా భూముల స్వాధీనానికి ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 240పై ఉప్పల్ నియోజకవర్గ రైతుల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రైతులతో కలిసి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని కలిశారు.ఈ సందర్భంగా రైతులు"మా భూములు మాకు కావాలి.. ఎలాంటి పరిహారం వద్దు.. జీఓ 240 వద్దు"అంటూ తమ ఆందోళన ను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రైతుల అభిప్రాయాలను కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే, వారి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోకుండా రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మూసీ నదికి సుమారు కిలోమీటర్ పరిధిలోని భూముల స్వాధీనం అంశంపై రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. చిన్నచిన్న కమతాలు కలిగిన రైతులు, ఇప్పటికే నివాస ప్రాంతాలు ఏర్పడిన భూముల యజమానులు, ఖాళీ స్థలాలు కలిగిన రైతుల విషయంలో ప్రభుత్వం అనుసరించనున్న విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని కోరారు.


# ఘనంగా ఉద్యమకారుడు తెలంగాణ సంపత్ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ ,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** ఉద్యమకారుడు తెలంగాణ సంపత్ తన జన్మదిన సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకం గా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు,ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ సంపత్‌కు శాలువా కప్పి సత్కరించి, హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు ఆశీర్వాదం అందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

# చేతి గోరుపై గణేష్ నిమజ్జన చిత్రం.





**ఉప్పల్,సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని తన చిత్రకళ ప్రతిభతో తన చేతి వేలు గోరుపై గణేశుడు నిమజ్జనం అవుతున్న చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి గణేష్ నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

# పశువైద్య విభాగం కార్యకలాపాలపై ఎంఎంసీ కమిషనర్ సమీక్ష

ప్రజారోగ్యం, జంతు సంక్షేమం, వీధి జంతువుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్



**ఉప్పల్ ,సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పశువైద్య విభాగం ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు, జంతు సంక్షేమ కార్యక్రమాలపై ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ఎం ఎం సి ప్రధాన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పశువైద్య విభాగం కార్యకలాపాలపై సమగ్రంగా సమీక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తో పాటు జంతు సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో భాగంగా వీధి కుక్కల నియంత్రణ, యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ ),యాంటీ రేబీస్ కార్యక్రమం అమలును పరిశీలించారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్,రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాలను నిబంధనలు, సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనసాగించాల ని సూచించారు. అక్రమ జంతువుల వధను నియంత్రించడం, మాంసం, బీఫ్, చికెన్, పంది మాంసం, చేపలు, గుడ్ల విక్రయ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించడం ద్వారా ప్రజలకు పరిశుభ్రమైన, మానవ వినియోగానికి అనుకూలమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. హోటళు ,, రెస్టారెంట్లలో పశువైద్య తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, నాణ్యత లేని లేదా అపరిశుభ్రమైన మాంసం, చికెన్, చేపలు, గుడ్లు తదితర పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలిగించే పందులు, వీధి పశువులు డెయిరీ పశువుల నియంత్రణపై కూడా కమిషనర్ సమీక్షించారు. రోడ్లపై సంచరించే పశువులను నియంత్రించడంతో పాటు, యజమానులు బాధ్యతా యుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా కోతుల బెడదను నియంత్రిం చేందుకు చర్యలు తీసుకోవా లని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సందర్భాల్లో నిబంధన ల ప్రకారం తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. అలాగే ఎం ఎం సి పరిధిలో చనిపోయిన జంతువుల కళేబరాలను ఫిర్యాదులు అందిన వెంటనే త్వరితగతిన తొలగించి, ప్రజారోగ్యానికి పర్యావరణా నికి ఎలాంటి హాని కలగకుండా శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఆదేశించారు. కళేబరాలు , మాంసశీ, చికెన్ దుకాణాల నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాల నిర్వహణపై కూడా కమిషనర్ సమీక్షించారు. చెంగిచెర్ల డ్రై రెండరింగ్ ప్లాంట్ ద్వారా వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెంపుడు జంతువులకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన పెట్ యానిమల్ క్రిమేటోరియం సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని, రక్షించబడిన జంతువులకు అవసరమైన సంరక్షణ అందించేందుకు సంబంధిత సంస్థలతో సమన్వయం కొనసాగించాలని కమిషనర్ సూచించారు. వీధి కుక్కల సంఖ్యను నియంత్రించ డంతో పాటు వాటికి బాధ్యతా యుతమైన పునరావాసం కల్పించే దిశగా ఇండీ కుక్కపిల్లల దత్తత కార్యక్రమాన్ని మరింత ప్రోత్సహించాలని కమిషనర్ సూచించారు. జంతు సంక్షేమ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికులు, వాలంటీర్ల సహకారంతో దత్తతపై అవగాహన పెంచాలని తెలిపారు. పెంపుడు జంతువుల నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మై క్యూర్ యాప్‌లో అందుబాటు లో ఉన్న పెట్ రిజిస్ట్రేషన్ సదుపాయంపై కూడా సమీక్షించారు. పెంపుడు జంతువుల గుర్తింపు, యజమాని వివరాలు, వ్యాక్సినేషన్ రికార్డుల నిర్వహణకు ఈ విధానాన్ని సమర్థవంతంగా వినియోగిం చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సంస్థల ప్రాంగణాల్లో వీధి కుక్కల నిర్వహణకు చేపడుతున్న చర్యలను కూడా కమిషనర్ సమీక్షించారు. సంబంధిత సంస్థల్లో నోడల్ అధికారుల నియామకం, ప్రాంగణాల భద్రత కుక్కల నిర్వహణకు అవసరమైన చర్యలను సమన్వయంతో కొనసాగించా లని సూచించారు. వేసవి కాలంలో వీధి కుక్కలకు తాగునీరు అందించేందుకు జంతు సంక్షేమ సంస్థల సహకారంతో ఏర్పాటు చేస్తున్న వాటర్ బౌల్స్ కార్యక్రమాన్ని కొనసాగించాలని కమిషనర్ ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అందుబాటులో ఉన్న యానిమల్ కేర్ సెంటర్లు, సిబ్బంది, పారా–వెటర్నరీ సిబ్బంది,



వెటర్నరీ వైద్యులు, జంతువుల పట్టివేత మరియు రవాణా వాహనాల వినియోగాన్ని కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణ, జంతు సంక్షేమం బాధ్యతాయుతమైన జంతు నిర్వహణ మధ్య సమతుల్యతతో పశువైద్య విభాగం పనిచేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ, సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.వీధి జంతువుల నియంత్రణ, రేబీస్ నివారణ, అక్రమ వధ నియంత్రణ, ఆహార పరిశుభ్రత, జంతువుల రక్షణ, పెంపుడు జంతువుల నమోదు ప్రజల్లో అవగాహన వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన పశువైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ శ్రీ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ స్పష్టం చేశారు.ఈ సమావేశం లో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తో పాటు హెల్త్ ఒ శానిటేషన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్లు రంజిత్, రామారావు, వెటర్నరీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

జెడ్పీ సీఈఓ సుధీర్





**ధారూర్, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి):** అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జెడ్పీ సీఈవో సుధీర్ అధికారులకు సూచించారు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు అధికారులను పలు సూచనలు చేశారు. మేజర్ సమస్యలను ఉన్నత అధికారులకు నివేదిక పంపాలని తెలిపారు. ఏవో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. మండలంలో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని దీనికి సంబంధించిన ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ ఉన్న ఫోన్ నెంబర్ సంబంధిత ఏ ఈ ఓ ల దగ్గర రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. మండలంలో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని జెడ్పీ సీఈవో సుధీర్ ఏవో కు తెలియజేశారు. మండల విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ...ప్రధానంగా ఉన్న సమస్య త్రీఫేస్ సమస్యతో ఎక్కువ ఉందని దీనికి గాను నాగ సంబంధర్ 33/11 కెవి పనులు త్వరగా పూర్తి అయితే రుద్రారం, ధారూర్ విద్యుత్ సమస్యల్లో అంతరాయం లేని విద్యుత్తు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో సాజీదా బేగం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన మహోత్సవం



**యాలాల్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి** నా భూతో నా భవిష్యత్ అన్న విధంగా వినాయక నిమజ్జనోత్సవం మండల పరిధిలోని సంగం లో ఘనంగా సాగింది. మండల పరిధిలోని సంఘం మూడో వార్డులో నెలకొల్పిన విఘ్నేశ్వర స్వామి 11 రోజులు పూజలు అందుకొని గంగమ్మ ఒడిలో నిమజ్జనానికి బయలుదేరారు. మాజీ సర్పంచ్ ఊరు బయట శ్రీలత, టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ లాలు ముదిరాజ్, ఊరి బయట ప్రశాంత్, మాధవ్, సందీప్ తదితరులు విఘ్నేశ్వర స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. అంగరంగ వైభవంగా సాగిన నిమజ్జనోత్సవం డీజే సౌండ్ ల మధ్య, వేద పండిత పురోహితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా సాగింది. గ్రామ యువత నిమజ్జనోత్సవం లో డప్పు చప్పుళ్ల మధ్య వేసిన చెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ మహోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# గణనాథుని కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**విశ్వశాంతి యూత్ క్లబ్ వినాయక మండపాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**హాజరైన మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**



**కొత్తూరు సెప్టెంబరు 24 (ప్రజా జ్యోతి)** గణనాథుని కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. కొత్తూరు మున్సిపాలిటీ లోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విశ్వశాంతి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల నరసింహ యాదవ్,వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ ఆధ్వర్యంలో వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో మున్సిపాలిటీ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు.భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ దోలి రవీందర్,మాజీ ఎంపిటిసి బ్యాగరీ యాదయ్య,సీనియర్ నాయకులు జోగు బాలరాజ్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళు శివకుమార్, నాయకులు బండి కృష్ణ,జంగయ్య యాదవ్,శ్రీను చారి, విశ్వశాంతి యూత్ క్లబ్ సభ్యులు నాగరాజు శర్మ, రవీందర్ యాదవ్,బండి శ్రావణ్,మేకల రాజు యాదవ్, మేకల గణేష్ యాదవ్, జాంగడిగూడెం యాదయ్య, మేకల కుమార్,బెంట్ కుమార్,మొద్ర కార్తీక్ రెడ్డి మాసుల సురేందర్,లక్ష్మారెడ్డి, బాతుక కుమార్ శ్రావణ్,గిరి యాదవ్,డిసిఎం బాలు, సాకలి రాజు,ఎరుకలి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

ఓటర్లుగానే కాదు.. పాలకులుగా బీసీలు ఎదగాలి
బీసీల రాజకీయ సాధికారత కోసం పోరాటం కొనసాగుతుంది
బీసీల రాజకీయ అధికార సాధనకే టీఆర్పీ పాదయాత్ర
తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న



**ధారూర్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు రాజకీయ రాజ్యాధికారం దక్కాలని టీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీల రాజకీయ సాధికారత కోసం టీఆర్పీ ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు. గోల్కొండ కోట నుంచి ప్రారంభమైన టీఆర్పీ పాదయాత్ర గురువారం ధరూర్ కు చేరుకొన్నారు. మార్గమధ్యలో ఉన్న కెరెల్లి గ్రామంలో బీసీల ఉద్యమం రాజకీయం పలువురు నినాదాలు చేశారన్నారు. అనంతరం ధారూర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. బీసీల జీవితాల్లో సమగ్ర మార్పు రావాలంటే రాజకీయ అధికారంలో వారి భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. పేద కుటుంబాలకు భూమి, పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య, మెరుగైన వైద్య సేవలు అందించాలంటే పాలనా వ్యవస్థలో మార్పు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని భూములు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయని ఆరోపిస్తూ, కులగణనలో బీసీల సంఖ్యను తప్పుగా నమోదు చేశారని ఆరోపించిన మల్లన్న, బీసీలు కేవలం ఓటు వేసే వర్గంగా కాకుండా నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో ఉండాలని అన్నారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరగకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. 2028 నాటికి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావాలన్నదే తమ రాజకీయ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇటీవల రేవంత్రెడ్డి చేపట్టిన కులగణనలో కోటి 80లక్షల మంది ఉన్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల జనాభా తగ్గడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, మండల స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కనకమామిడిలో దత్తాత్రేయ గణపతి లడ్డూకు విశేష ఆదరణ

పదేళ్లుగా వినాయకుని లడ్డూ ప్రసాదం దక్కించుకుంటున్న ఎన్ఎస్సీ బ్రదర్స్
నరసింహ, నవీన్, చంద్రకాంత్ అన్నదమ్ముల ప్రత్యేకత



**మొయినాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో దత్తాత్రేయ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాటకు విశేష ఆదరణ లభించింది. గ్రామంలో ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే లడ్డూ వేలంలో భక్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ఈ క్రమంలో దత్తాత్రేయ గణపతి లడ్డూను గత పదేళ్లుగా అన్నదమ్ములు కలిసి వేలం పాటలో దక్కించుకోవడం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఎన్ఎస్సీ బ్రదర్స్‌గా గుర్తింపు పొందిన నరసింహ, నవీన్, చంద్రకాంత్ ముగ్గురు అన్నదమ్ములు వరుసగా పదేళ్లుగా గణపతి లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. ఈ ఏడాది కూడా రూ.4,77,777లకు లడ్డూను దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం గణపతి లడ్డూ వేలంలో పాల్గొని లడ్డూను దక్కించుకోవడాన్ని వారు ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. భక్తి, ఐక్యతతో అన్నదమ్ములు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటుండటంతో గ్రామస్థులు అభినందిస్తున్నారు. గణనాథుడి ఆశీస్సులతో తమ కుటుంబంతో పాటు గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఎన్ఎస్సీ బ్రదర్స్ తెలిపారు. లడ్డూ వేలం కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులతో సందడి నెలకొంది,

# హైదరాబాద్ గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు...ట్రాఫిక్ ఆక్షాలు

**శాంతిభద్రతల కోసం 4 రాపిడ్ యాక్షన్ ఫోర్స్**

**బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మాల్స్, జనసమ్మర్థ ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు**

**డీజేలు, సౌండ్ మిక్సర్లు, బాణసంచా కాల్చడంపై సిటీ పోలీస్ పూర్తిగా నిషేధం**




**హైదరాబాద్ సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి ) :** గ్రేటర్ హైదరాబాద్ లో వినాయక నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం హైదరాబాద్ కమిషనరేట్‌కు చెందిన లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, సిటీ సెక్యూరిటీ వింగ్, సీఏఆర్ తదితర విభాగాల నుంచి దాదాపు 20 వేల మంది సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచారు.ఇతర జిల్లాల నుండి 8,142 మంది అధికారులు, సిబ్బందితో కూడిన 42 ప్లాటూన్లను రప్పించి ఏడు జోన్లకు కేటాయించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల కోసం 4 రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్‌ఏఎఫ్) కంపెనీలను చార్మినార్, గోల్కొండ, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లలో, 2 సీఆర్‌పీఎఫ్ కంపెనీలను ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లలో మోహరించారు. 53 బీడీ టీంలు ఈ బందోబస్తులో విధుల్లో ఉంటున్నాయి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మాల్స్ వంటి జనసమ్మర్థ ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

శోభాయాత్రలో ప్రధాన ప్రాంతాలైన మొజంజాహి మార్కెట్, బషీర్ బాగ్, తదితర ప్రాంతాల్లో ఐజీ, డీఐజీ ర్యాంకు అధికారులతో పర్యవేక్షిస్తున్నారు . ప్రజారోగ్యం, శబ్ద కాలుష్య నియంత్రణపై సుప్రీంకోర్టు వెలువరించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలు, సౌండ్ మిక్సర్లు, అధిక శబ్ద తీవ్రత కలిగించే పరికరాలు, బాణసంచా కాల్చడంపై సిటీ పోలీస్ పూర్తిగా నిషేధం విధించింది. ఈ అంశంపై ఇప్పటికే జారీ చేసిన ఉత్తర్వులను అతిక్రమిస్తే పరికరాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు . మరోవైపు మహిళలు, యువతుల భద్రతకు పెద్దపీట వేస్తూ మూడు షిఫ్టుల్లో 26 షీ-టీమ్స్ బృందాలు ఏర్పాటు చేశారు . నిమజ్జనం రోజున నేర నియంత్రణ కోసం సీసీఎస్ పరిధిలో 139 మంది సిబ్బందిని 5 సెక్టార్లుగా విభజించి, 25 ప్రత్యేక బృందాలుగా మఫ్టీలో నిఘా ఉంచనున్నారు. ఆపదలో ఉన్న మహిళలు తక్షణమే డయల్ 112 లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు .

**ఊరేగింపు మార్గాలు..**

ప్రధాన ఊరేగింపు బాలాపూర్ గణేష్ మండపం నుండి ప్రారంభమై గణేష్ చౌక్, డైమండ్ హోటల్ వై జంక్షన్ , గుర్రం చెరువుపై ఉన్న కట్టమైసమ్మ దేవాలయం మీదుగా కేశవగిరి, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ లెఫ్ట్ టర్న్ – మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్, ఫలక్‌నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , అలియాబాద్ , నాగులచింత , చార్మినార్, మదీనా , అఫ్జల్‌గంజ్, ఎస్ఏ బజార్, ఎం.జి. మార్కెట్ , అబిడ్స్ ఎక్స్ రోడ్,బషీర్‌బాగ్, లిబర్టీ జంక్షన్ , అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ మార్గ్ , పివిఎన్ఆర్ మార్గ్ (నెక్లెస్ రోడ్) వైపు సాగుతుంది.

**సికింద్రాబాద్ ఊరేగింపు ...**

సంగీత్ థియేటర్ నుండి ప్రారంభమై ప్యాంటీ నుండి ప్యారడైజ్ జంక్షన్ ,ఎంజి రోడ్ , రాణిగంజ్, కర్బాలా మైదాన్, సోనాబాయి మసీదు ,సెయిలింగ్ క్లబ్ , ట్యాంక్ బండ్ ద్వారా ఎన్టీఆర్ మార్గ్ , పివిఎన్ఆర్ మార్గ్ చేరుకుంటుంది. చిలకలగూడ ఎక్స్ రోడ్స్ నుండి వచ్చే విగ్రహాలు గాంధీ హాస్పిటల్ , ఆర్‌టిసి ఎక్స్ రోడ్ ద్వారా నారాయణగూడ ఎక్స్ రోడ్ వద్ద ప్రవేశించి



హిమాయత్‌నగర్ వై జంక్షన్ మీదుగా లిబర్టీ జంక్షన్ వద్ద ప్రధాన ఊరేగింపులో కలుస్తాయి.

**ఉప్పల్ ప్రాంతం నుండి వచ్చే విగ్రహాలు ...**

విశాల్ మెగా మార్ట్ రామంతపూర్ ,శ్రీరమణ జంక్షన్ , 6 నంబర్ జంక్షన్ (18 అడుగులు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలు కుడివైపు తిరిగి అలీ కేఫ్ , జిందా తిలిస్మాత్, 6 నంబర్ జంక్షన్ వైపు తీసుకోవాలి . తిలక్ నగర్ , శివం రోడ్డు , ఓయూ ఎన్‌సిసి , విద్యానగర్ టి జంక్షన్ , హిందీ మహావిద్యాలయ ఎక్స్ రోడ్స్, ఫీవర్ హాస్పిటల్ , టివై మండలి, బర్కత్‌పురా ఎక్స్ రోడ్స్ మీదుగా వైఎంసిఏ వద్ద ప్రవేశించి నారాయణగూడ ఎక్స్ రోడ్స్ చేరుకుకనకమామిడిలో దత్తాత్రేయ గణపతి లడ్డూకు విశేష ఆదరణ

# ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని మోదీ రాజీనామా చేయాలి

**ఎన్నికల సంఘంపై వస్తున్న ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలి**

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల :** దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్న వేళ ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిదని ఎంపీ వంశీకృష్ణ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల అర్హతలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోదీకి జవాబుదారీనా.. లేక రాజ్యాంగానికి, దేశ ప్రజలకు జవాబుదారీనా అని వంశీకృష్ణ ప్రశ్నించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన.. ఓటర్ల జాబితాలో మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమేనని ఎంపీ అన్నారు. కోట్లాది మంది ఓటర్లకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలిచేలా ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కోరారు. ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు మౌనం సమాధానం కాదని, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ పై తన బాధ్యతను స్పష్టం చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాథులకు జెండా ఊపి స్వాగతం



**మంచిర్యాల :** సీసీసీ నస్పూర్‌లో గురువారం గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు హిందూ ఉత్సవ సమితి వేదిక వద్ద నస్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ జెండా ఊపి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి కర్ణకంటి రవీందర్, సతీష్ భవాని (కామాఖ్య దేవాలయం), నస్పూర్ లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ రఘుపతిరావు, రాజలింగం, శ్రీరామోజ్ రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. గణనాథుల శోభాయాత్ర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కాచిగూడ రైల్వేస్టేషన్ కొత్త సొబగులు

**హైదరాబాద్ :** భాగ్యనగర చారిత్రక శోభకు, నిజాం కాలం నాటి నిర్మాణ వైభవానికి ప్రతీకగా నిలిచే కాచిగూడ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూనే ప్రయాణికులకు ఆధునిక సదుపాయాలు అందించేలా స్టేషన్ పునరాభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే ప్రాథమిక ప్రణాళిక సిద్ధం చేసింది. డ్రాఫ్ట్ కాన్సెప్ట్ ప్లాన్ ప్రకారం సుమారు రూ.474.29 కోట్ల అంచనా వ్యయంతో స్టేషన్‌ను ఆధునికీకరించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రస్తుతం ఇది కేవలం డ్రాఫ్ట్ ప్లాన్ మాత్రమేనని, తుది ప్రణాళికలో కొన్ని మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉందని రైల్వే అధికారులు తెలిపారు.స్టేషన్ పశ్చిమ వైపున ఉన్న పురాతన హెరిటేజ్ భవనాన్ని యథాతథంగా పరిరక్షించాలని ప్రతిపాదించారు. అదే సమయంలో తూర్పు వైపు, అంబర్‌పేట వైపున ఆధునిక టెర్మినల్ భవనాన్ని నిర్మించేలా డ్రాఫ్ట్ ప్లాన్‌ను రూపొందించారు. దీంతో పాత నిర్మాణానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడుతూనే కొత్త అవసరాలకు అనుగుణంగా స్టేషన్‌ను విస్తరించే అవకాశం ఏర్పడుతుంది. ప్లాట్‌ఫాంల పైన 72 మీటర్ల వెడల్పు, 115 మీటర్ల పొడవుతో విశాలమైన ఎయిర్ కాన్‌కోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

## పదేళ్లుగా వినాయకుని లడ్డూ ప్రసాదం దక్కించుకుంటున్న ఎన్ఎన్‌సీ బ్రదర్స్

**నరసింహ, నవీన్, చంద్రకాంత్ అన్నదమ్ముల ప్రత్యేకత**

**మొయినాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో దత్తాత్రేయ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాటకు విశేష ఆదరణ లభించింది. గ్రామంలో ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే లడ్డూ వేలంలో భక్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో దత్తాత్రేయ గణపతి లడ్డూను గత పదేళ్లుగా అన్నదమ్ములు కలిసి వేలం పాటలో దక్కించుకోవడం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఎన్ఎన్‌సీ బ్రదర్స్‌గా గుర్తింపు పొందిన నరసింహ, నవీన్, చంద్రకాంత్ ముగ్గురు అన్నదమ్ములు వరుసగా పదేళ్లుగా గణపతి లడ్డూను వేలంలో దక్కించుకుంటున్నారు. ఈ ఏడాది కూడా రూ.4,77,777లకు లడ్డూను దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం గణపతి లడ్డూ వేలంలో పాల్గొని లడ్డూను దక్కించుకోవడాన్ని వారు ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. భక్తి, ఐక్యతతో అన్నదమ్ములు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటుండటంతో గ్రామస్థులు అభినందిస్తున్నారు. గణనాథుడి ఆశీస్సులతో తమ కుటుంబంతో పాటు గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఎన్ఎన్‌సీ బ్రదర్స్ తెలిపారు. లడ్డూ వేలం కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులతో సందడి నెలకొంది,ని ఆర్‌టిసి ఎక్స్ రోడ్స్ నుండి వచ్చే ఊరేగింపులో కలుస్తుంది.

**దిల్‌సుఖ్‌నగర్ విగ్రహాలు ...**

ఐఎస్ సదన్ , సైదాబాద్ , చంచల్‌గూడ నుండి నల్గొండ ఎక్స్ రోడ్ వద్ద కలిసి, పెద్ద విగ్రహాలు మూసారాంబాగ్ మీదుగా అంబర్‌పేట్ వైపు వెళ్తాయి. తార్నాక వైపు నుండి వచ్చే విగ్రహాలు ఓయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ రోడ్డు, అడిక్‌మెట్ మీదుగా విద్యానగర్ ద్వారా ఫీవర్ ఆసుపత్రికి చేరుకుంటాయి. టోలిచౌకి, రేతిబౌలి, మెహదీపట్నం ఊరేగింపులు మాసబ్ ట్యాంక్ , అయోధ్య జంక్షన్, నిరంకారీ భవన్, ద్వారకా హోటల్ జంక్షన్,ఇక్బాల్ మినార్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ , పివిఎన్ఆర్ మార్గ్ చేరుకుంటాయి. ఎర్రగడ్డ నుండి వచ్చే విగ్రహాలు ఎస్ఆర్ నగర్ , అమీర్‌పేట్ , పంజాగుట్ట , ఖైరతాబాద్ మీదుగా నిరంకారీ భవన్ వద్ద మెహదీపట్నం ఊరేగింపుతో కలిసి ఎన్టీఆర్ మార్గ్, పివిఎన్ఆర్ మార్గ్‌కు వెళ్తాయి. టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ విగ్రహాలు సీతారాంబాగ్ ,బోయ్‌గూడ కమాన్,వోల్గా హోటల్ ఎక్స్ రోడ్స్,అఘాపురా , గోషామహల్ బారాదరి,అలస్కా , మలక్‌కుంట జంక్షన్ మీదుగా ఎంజే మార్కెట్ వద్ద ప్రధాన ఊరేగింపులో కలుస్తాయి. కుల్సుంపురా, జియాగూడ విగ్రహాలు పురానాపూల్ ఎక్స్ రోడ్ , జుమ్మెరాత్ బజార్ , రాణి అవంతి భాయి విగ్రహం, ఎంజే బ్రిడ్జ్ , ఛత్రి ,అలస్కా , మాలకుంట మీదుగా ఎంజే మార్కెట్ వద్ద కలుస్తాయి. అత్తాపూర్, ఆరాంఘర్, కామాటిపురా, బహదూర్పురా విగ్రహాలు పురానాపూల్ దర్వాజా , సిటీ కాలేజీ, ఎంజే బ్రిడ్జ్, ఛత్రి ,అలస్కా మాలకుంట మీదుగా ఎంజే మార్కెట్ వద్ద ప్రధాన ఊరేగింపులో కలుస్తాయి. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శనివారం 10 గంటల వరకు పై ప్రధాన ఊరేగింపు మార్గాల్లో విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలు తప్ప ఇతర ఏ ట్రాఫిక్‌కూ అనుమతి ఉండదు. ఎన్టీఆర్ మార్గ్, పివిఎన్ఆర్ మార్గ్, ట్యాంక్ బండ్ , ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌లపై ఆంక్షలు అవసరాన్ని బట్టి పొడిగిస్తారు. పలు చోట్ల ట్రాఫిక్ ను కూడా దారిమళ్లించనున్నారు.

పార్కింగ్ ...

విగ్రహాల నిమజ్జనం చూడటానికి వచ్చే భక్తులు తమ వాహనాలను ఎన్టీఆర్ స్టేడియం ,కట్టమైసమ్మ ఆలయం లోయర్ ట్యాంక్ బండ్ రోడ్డు ,అమరవీరుల స్మారక పార్కింగ్ (డిపార్ట్‌మెంట్ పార్కింగ్) , విశ్వేశ్వరయ్య భవన్ పార్కింగ్,ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ,ఎంఎంటిఎస్ ఖైరతాబాద్ ,పబ్లిక్ గార్డెన్స్ ,ఖిల్వత్ గ్రౌండ్ పార్కింగ్ , చార్మినార్ బస్ స్టాప్ ,కులీ కుతుబ్ షా స్టేడియం వద్ద పార్క్ చేసి కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది . నిమజ్జనం పూర్తి చేసుకున్న ఖాళీ లారీలు నెక్లెస్ రోడ్ రోటరీ ,ఖైరతాబాద్ ఫ్లైఓవర్,వివి విగ్రహం జంక్షన్, కెసిపి జంక్షన్ మీదుగా వెళ్లాలి. వీటిని లక్డీకాపూల్, తెలుగు తల్లి విగ్రహం వైపు అనుమతించరు.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసానివ్వాలి

**సోనాల :** సోనాల మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సూసింద్ అనే కౌలురైతు గత కొన్ని రోజుల క్రితం సాగు చేస్తున్నా పంట పొలం లోనే పురు గుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు స్వరా జ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు షారుక్ కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వాస్తవ ఆర్థి క స్థితిగతులపై కుటుంబ సభ్యుల నుండి సమాచారం తీసుకుం టూ, తాను తీసుకున్న కౌలు భూమి 4 ఎకరాల భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నా సందర్భంలో తను సాగుచేస్తున్న పంట భూమిలో పత్తికట్టే తీస్తున్న క్రమంలో పంటలకు అయినా ఖర్చులకి మరియు గత ఏడాదిలో ఆశించినంత పంట దిగుబడి రాక వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వాస్తవంగా గత సంవత్సరం ఆగస్టు 16 నుండి నవంబర్ 04 వరకు కురిసిన అతి భారీ వర్షాలకి పంటా తాయు ఎదుగకుండా మరొక పక్క ప్రకృతి విపత్తుల ద్వారా పంటలకి అధిక వర్షపాతలు నమోదు కావడంతో తాను సాగుచేసిన పంట భూమిలో ఆశించినంత పంట దిగుబడి రానందున మరియు ఈ ఖరీఫ్‌లో ఆశించినంత పంట ఎదుగుదల లేకపోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు..

## కుచులాపూర్‌లో ఘనంగా పోషణ మాసం

**బోథ్ :** బోథ్ మండలంలోని కుచు లాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమా న్ని గురువారం ఘ నంగా నిర్వహించా రు. దీనిలో భాగంగా వివిధ రకాల ఆకు కూరలు, కూరగాయ లు, పప్పులు, గుడ్లు, పండ్లు పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం మూలంగా ఆరోగ్యకరమైన కుటుంబా ల సమాజాన్ని నిర్మించవచ్చని